304054

అత్యున్నతమైన వజ్రాలకు, అధునాతనమైన బంగారు నగలకు
మా షాపుకు ఒకసారి దయచేయండి
ఎల్.కె.ఎస్.జ్యూయలర్స్
ఫోన్: 32775
మెయిన్ ఎ.ఎ.సి. రోడ్, మచిలీపట్నం-1.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

కంచి దర్శనం బనారస్ బంగుళూరు
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ

ఉదయం *** విజయవాడ శుక్రవారం 26—5—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచి 55 8 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ మ్యాటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

14 లక్షల మంది వ్యవసాయ కూలీలకు మూడేళ్లలో గృహవసతి

రు. 66 కోట్లు ఖర్చు: రాష్ట్ర ప్రభుత్వ పథకం

కేంద్రం ఆమోదానికి పంపినట్టు మంత్రి ఎం. వి. కృష్ణారావు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 25:

రాష్ట్రంలో గృహవసతి లేని 14,11, 93 మంది వ్యవసాయ కూలీలకు 64 కోట్ల 66 లక్షల 13 వేల రూపాయల ఖర్చుతో ఇళ్ల స్థలాలు పంచిపెట్టే పథకం ఒకటి కేంద్ర ప్రభుత్వ మోదం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ 14 లక్షలకు పైబడిన వ్యవసాయ కూలీలకు 94 వేల ఎకరాల భూమి అవసరమవుతుందని, ఒక్కొక్క కుటుంబానికి 200 చదరపుటడుగుల స్థలం కేటాయించాలని ప్రతిపాదించబడిందని ఆయన చెప్పారు.

ఈ 94 వేల ఎకరాల భూమి ప్రభుత్వం సేకరించడానికి 44 కోట్ల రూపాయలు, దాన్ని అభివృద్ధి చేసి మంచి నీరు మొదలైన కనీస సౌకర్యాలు కల్పించి ఇవ్వడానికి 21 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ మొత్తము డబ్బు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన చెప్పారు.

ఈ ఇళ్ల స్థలాల పంపకం దశలవారీగా మూడేళ్లకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినదని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం భూమి కొనుగోలు చేయడానికి ఆదిలాబాద్ వంటి జిల్లాలలో ఎకరానికి రు. 2500, తూర్పు, పశ్చిమ గోదావరి వంటి జిల్లాలలో రు. 7 వేలు అవుతుందని ఆయన వివరించారు.

ఒక్కొక్క ఎకరం ప్రాంతంలో 15 కుటుంబాలకు మాత్రం ఇళ్ల స్థలాలు కేటాయిస్తారు. మిగిలిన భూమిని రోడ్లు, ఆటల స్థలాలు మొదలయినవాటికి వినియోగిస్తారు. ఒక్కొక్క ఇంటి స్థలంపై అభివృద్ధి ఖర్చు రు. 150 అవుతుందని అంచనా.

ఈ సందర్భములో తాము ఢిల్లీలో గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్‌తో చర్చలు జరుపనున్నామని కూడా ఆయన చెప్పారు. శ్రీ కృష్ణారావు ఇవ్వాళ ఢిల్లీ వెడుతున్నారు.

ఆయన హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలలో సాంఘిక సంక్షేమ అభివృద్ధి విషయంలో ఆయా రాష్ట్రాలు చేపట్టిన పథకాలను పరిశీలన చేస్తారు. తిరిగి వచ్చే నెల అయిదవ తేదీన ఆయన ఇక్కడకు వస్తారు.

"నమ్ము, నమ్మకపో — ఇన్నాళ్లు మంత్రిదార 'క్యూ'లోనే ఉన్నాను."

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 25

విజయవాడలో అత్యధిక ఉష్ణోగ్రత 104 డిగ్రీలు.

ధరల అదుపునకై కేంద్ర ఆహార సంస్థ కొత్త చర్యలు

ఇక్బాల్ సింగ్ ప్రకటన: హైదరాబాదులో విక్రయ కేంద్రానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 25:

ఆహార ధాన్యాల ఉత్పత్తి మనదేశ స్వయంసమృద్ధి పెరిగడమే గాక, ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయగల స్థితికి వచ్చిందని ఫుడ్ కార్పొరేషన్ అధ్యక్షుడు సర్దార్ ఇక్బాల్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

వచ్చే జూన్ ఒకటవ తేదీనుంచి పశ్చిమాసియా దేశాలకు, ఆగ్నేయాసియా దేశాలకు పంది ఎగుమతి చేయడానికి తాము నిర్ణయించామన్నారు.

గత యేడాదిలో 14 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి కాగా ఈ యేడాదిలో అది 24 లక్షల టన్నులకు పెరిగింది. గోధుమ రవాణా చేయడం పెద్ద సమస్య. దీని రవాణా, పంపిణీకి బృహత్తర కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో సమీపంలో నెలకొల్పిన ఫుడ్ కార్పొరేషన్ విక్రయ కేంద్రానికి నేడు ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవ సభకు ఫుడ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఇక్బాల్‌సింగ్ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు.

సివిల్ సప్లయిల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు కూడా ఈ సభకు హాజరైనారు.

శ్రీ ఇక్బాల్‌సింగ్ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

సి. ఎఫ్.—480 పథకంపై ఆధారపడే స్థితి తొలగిపోయింది. మన దేశంలో ఇప్పుడు ఆహార ధాన్యాల అవసరాలు తీరడమే గాక, ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయగల స్థితికి వచ్చింది.

తెరవాలని నిశ్చయించాము. రెండేళ్లలో వీటి సంఖ్యను 300 కు పెంచుతాము. హైదరాబాద్‌లో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి ప్రారంభిస్తాము. దక్షిణాదిలో ఏడు కేంద్రాలు నెలకొల్పుతాము.

ప్రజలకు చవుక ధరలకు వస్తువులు లభ్యం కావడానికి వస్తువుల కొరత లేకుండా పుండటానికి, దేశంలో పెక్కు చోట్ల చిల్లర విక్రయ కేంద్రాలను కూడా ప్రారంభించదలచాము.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సంస్థ ప్రజల ప్రయోజనాలకోసం పని చేస్తున్నదని, ధరలను అదుపు చేయడానికి గట్టిగా కృషిచేస్తున్నదని చెప్పారు.

ఫుడ్‌కార్పొరేషన్ స్థాపించి విక్రయకేంద్రాలు కాలక్రమంలో ఆశించిన ఫలితాలను సాధించగలవని తాను నమ్ముతున్నానని, పార్లమెంటులోను, శాసనసభలలోను ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుంటూ ఫుడ్‌కార్పొరేషన్ పురోగమిస్తూన్నదని ముఖ్యమంత్రి అన్నారు

ఫుడ్ కార్పొరేషన్ ఉనికి ప్రభావమైనదని ఇప్పుడు రుజువైనదని ఆయన అన్నారు.

ఉత్పత్తిదారులకు వినియోగదారులకు సరసమైన ధరలు పుండేటట్లు చూడటానికి ఈ సంస్థ తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు.

తొలుత ఎఫ్. సి. ఐ. జోనల్ మేనేజర్ శ్రీ వి. సుందర్‌సేన్ సభికులకు స్వాగతం చెప్పి విక్రయ కేంద్రం లక్ష్యాలను వివరించారు.

ఫుడ్ కార్పొరేషన్ ప్రాంతీయ మేనేజరు బ్రిగేడియర్ జి. ఎం. సయ్యాద్ వందన సమర్పణ చేశారు.

తిరువనంతపురం, మే 25 : తిరువనంతపురం నగరాభివృద్ధి పథకాన్ని అమలుపరచడానికి ఆ నగరంలోని ఒక సినిమా థియేటర్ వైమానిక ఇంజనీరు నుంచి శుక్రవారము ఇక్కడకు వస్తున్నారు.

శ్రీ జి. ఎస్. మిశ్రా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ శోధికారిగా ఎన్నిక

న్యూఢిల్లీ, మే 25 : శ్రీ గార్గి శంకర్ మిశ్రా, లోక్ సభ సభ్యులు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కోశాధికారిగా తనతో పాటే చేసిన శ్రీ శశిభూషన్‌ను వోడించి గెలుపొందారు.

కోశాధికారి పదవికి, 16 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నికకు పోలింగ్ నేడు జరిగింది.

—:o:—

ఇంఫాల్, మే 25 : మణిపూర్ 1972—73 కొత్త బడ్జెట్‌లో కొత్త పన్నుల విధింపు జరగలేదు. ఆయ— వ్యయాలను సరిసమానం చేసి చూపారు.

ఐరోపా సమస్యలపై నిక్సన్ - బ్రెజ్నెవ్ చర్చలలో స్థూలంగా ఒప్పందం

నాయకుల మంతనాలు వ్యాపార సరళిలో నిర్మాణాత్మకంగా సాగుతున్నట్లు అమెరికా, రష్యా ప్రతినిధుల ప్రకటన

మాస్కో, మే 25 : సోవియెట్—అమెరికన్ అధినాయక సమావేశంలో ఐరోపా సమస్యలపై నిన్న స్థూలమయిన అంగీకారం కుదిరింది. ఐరోపా ఖండంలో ఉద్రిక్తతలను మరింతగా సడలించడానికి అవసరమయిన చర్యలను కొనసాగించేందుకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని అధినాయక సమావేశంలో గుర్తించారు.

అధినాయక సభ విశేషాలపై సోవియెట్ అమెరికన్ వర్గాల ప్రతినిధులు నిన్న పత్రికల వారికి వివరించినప్పుడు పై విషయాన్ని తెలియజేశారు. అధినాయక చర్చలు వ్యాపార సరళిలో నిర్మాణాత్మకమయిన వాతావరణంలో సాగుతున్నాయని వారు అన్నారు.

రోదసీ పరిశోధన, రోదసీని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోవడం, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సహకారం మొదలయిన వాటిపై రెండు ఒప్పందాలు కుదుర్చుకోవడం నిన్నటి చర్చల్లో ముఖ్య విశేషంగా చెప్పవచ్చు.

నిన్న ఉదయం రెండుగంటల సేపునిస్తృత సమావేశం జరిపిన అనంతరం సోవియెట్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియొనిడ్ బ్రెజ్నెవ్, అధ్యక్షుడు నిక్సన్‌లు నిన్న సాయంకాలం తిరిగి సమావేశమయినారని, నిన్నర్రాత్రి 9 గంటలకు కూడా మంతనాలు కొనసాగుతున్నాయని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు.

నిన్న సాయంకాలం చర్చలు మాస్కో పొలిమేరల్లో ఉన్న శ్రీ బ్రెజ్నెవ్ గ్రామీణ విశ్రాంతి గృహం 'దాచా'లో జరిగాయి. శ్రీ బ్రెజ్నెవ్ అమెరికా అధ్యక్షుని ముందుమాస్కోలోని తన నివాసానికి తీసుకొని వెళ్లి అక్కడ నుంచి గ్రామీణ విశ్రాంతి గృహానికి తోడ్కొని వెళ్లారు.

శ్రీ నిక్సన్ అనుకోకుండా గ్రామీణవిశ్రాంతి గృహాన్ని సందర్శించడం, జెనిన్‌గ్రాడ్‌లోని ఎలక్ట్రానిక్స్ కర్మాగారం సందర్శన కార్యక్రమాన్ని ఆయన రద్దు చేసుకోవడం మొదలయిన వాటినిబట్టి చూస్తే నాయకులమధ్య సఖ్యత కుదిరినదని, ద్వైపాక్షిక మయిన,అంతర్జాతీయ మయిన సమస్యలలో చాలా క్లిష్టమయినవాటి గురించి వారు ఉధృతంగా చర్చలు సాగిస్తున్నారని భావించవలసి వస్తోంది.

సోవియెట్ ప్రతినిధి శ్రీ లియొనిడ్ జమ్యాటిన్ విలేఖరులతో మాట్లాడుతూ మాస్కో వార్సాలు బాన్‌తో చేసుకున్న ఒప్పందాలవల్ల బెర్లిన్‌పై నాలుగు రాజ్యాల మధ్య కుదిరిన సంధివల్ల ఉద్రిక్తతను తగ్గించే దిశలో కొంత మార్పు సంభవించినదని అధినాయక సభ గమనించినదన్నారు.

బరోపా భద్రతా మహాసభ 1972లో జరగాలని సోవియెట్ యూనియన్ కోరుతున్నదని, అందుకోసం ప్రయత్నాలు చేస్తున్నదని, హెల్సింకీలో సన్నాహక సమావేశం ప్రతిపాదనను అది బలపరుస్తోందని ఆయన చెప్పారు.

అమెరికా ప్రతినిధి శ్రీ రోనాల్డ్ జీగ్లర్ తమ వైఖరిని వివరిస్తూ ఐరోపాలో ఉద్రిక్తతను సడలించే కృషిని అమెరికా బలపరుస్తోందని అన్నారు.

అధినాయక సమావేశంలో చర్చకు వచ్చిన ఐరోపా సమస్యల గురించి ఆ ప్రతినిధి వివరిస్తూ సేనలను తులనాత్మకంగా తగ్గించడం కోసం ఆ సమస్యలలో ఒకటనిలన్నారు.వాటి స్థిర, ఆయుధాల పరిమితి వ్యవహారాలపై చర్చలు కొనసాగుతున్నాయని, హెల్సింకీలోని ఆయుధాల పరిమితినమావేశంలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు గురువారం నాడు మాస్కో వస్తున్నారని శ్రీ జీగ్లర్ అన్నారు.

26, 27 తేదీలలో ఆర్. టి. సి. ఉద్యోగుల ప్రదర్శనలు

—వేతనాలు పెంచాలని కోరుతూ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు తమ కోర్కెల సిద్ధపరచై ఈ నెల 26, 27 తేదీలలో రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు జరపాలని ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం పిలుపు ఇచ్చింది.

ఈ నెల 30వ తేదీన సమ్మె నోటీసు ఈ సంఘం భోటింగు జరుపుతుంది.

సమ్మె తేదీ నిర్ణయానికి జూన్ రెండవ తేదీన సంఘం కార్యవర్గము సమావేశమవుతుంది.

ఈ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆర్. టి. సి. పట్ల రాష్ట్రప్రభుత్వము అనుచిత వైఖరి చేపట్టినదని, తరిగి చెల్లించవలసిన బకాయి కింద పరిగణించబడుతున్న చెల్లుబడిపై వడ్డీ రూపంలో ఆర్.టి.సి. నుంచి ఏటా రు. 118 లక్షలు ప్రభుత్వానికిమంజూరుతున్నదని, ఇదిగాకనోటారు వాహనాల పన్ను కింద ఏటా రు. 400 లక్షలు మంజూరవుతున్నదని, అంతేగాక, మోటారు వాహనాల పన్నుపై పెట్టే సర్‌చార్జి కింద ఏటా రు. 48 లక్షలు ప్రభుత్వానికి వెడుతున్నదని చెప్పారు.

డీజిల్ ఆయిల్‌ను పెద్ద మొత్తములో కొనగోలు చేయడానికిగాను తక్కువ రేటు ఇవ్వడానికి భారతప్రభుత్వము నిరాకరిస్తున్నదని, ఏడీ భాగాలు ప్రియమైనవనీ, వీటి లభ్యం కావడం లేదని ఆయన తెలిపారు.

ఎగర సిబారు సర్వీసుల వల్ల ఆర్. టి. సి. కి ఏటా రు. 120 లక్షల నష్టం వస్తున్నదని, మోటారు వాహనాలపై పన్నుల విధానం రోజుభాయిష్టంగా వున్నదని దూరప్రయాణాలు చేసే టూరిస్టు బస్సులకు పన్నుల పద్ధతి అనుకూలంగా ఉన్నదని, అంతేగాక ఆర్. టి. సి. బస్టాండ్లలో తరిగే ప్రైవేటు బస్సులకు వ్యతిరేకంగా ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకోకడం లేదని, దీనివల్ల ఆర్. టి. సి. కొంత నష్టపడుతున్నదని ఆయన వివరించారు.

ఆర్. టి. సి. ప్రతి రోజు కేంద్రానికి, రాష్ట్రప్రభుత్వమునకు పన్ను రూపంలో రు. 2 లక్షలు చెల్లిస్తున్నదని, ఇకపోతే ఆర్.

(మిగతా 4 వ పేజీలో)

భారత సరిహద్దులు రష్యా పటాల్లో తప్పుగా చిత్రీకరణ

మాస్కో యిచ్చిన మౌలిక వాగ్దానాల అమలుకై భారత్ వత్తిడి: స్వరన్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 25 :

భారతదేశపు ఉత్తర సరిహద్దులను రష్యా చిత్రపటాలలో తప్పుగా గుర్తించటం లోపటుంటి రాజకీయ ప్రాధాన్యత లేదంటూ మౌలికంగా యిచ్చిన హామీలను కార్యరూపంలో అమలు పర్చవలసిందిగా సోవియట్ యూనియన్‌పై భారతదేశం వత్తిడి తెస్తూనే వుంటుందని లోక్‌సభలో నేడు విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ పేర్కొన్నారు.

మామూలికంగా చేసిన వాగ్దానాలను ఎప్పుడు అమలు పర్చగలరో చెప్పవలసింది సోవియట్ యూనియనేనని కూడా శ్రీ స్వరన్‌సింగ్‌అన్నారు. మహోన్నత సోవియెట్ విజ్ఞాన సర్వస్వం మొదటి సంపుటిలో ప్రచురితమైన చిత్రపటాన్ని సరిదిద్దవలసిన అగత్యం లేదు అని సోవియెట్ యూనియన్ ఎన్నడూ చెప్పలేదు అని కూడా ఆయన ప్రకటించారు.

భారత్‌లో గల నేఫా, అక్సాయ్ చిన్‌లలోని అనేక ప్రాంతాలు చైనా భూభాగంలో భాగంగా చూపిస్తున్న సోవియెట్ చిత్రపటం విషయమై ప్రభుత్వ దృష్టికి తెస్తూ శ్రీయుతులు బి. కె. దాస్ చౌధురి, హెచ్. ఎం. పటేల్, ప్రణాగదేవ్‌లు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి విదేశాంగ మంత్రి సమాధానం చెప్పారు.

సోవియెట్ విజ్ఞాన సర్వస్వాన్ని ఇంగ్లీషులో ప్రచురించటానికి అమెరికన్ సంస్థకు, సోవియెట్ ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒక ఒప్పందం వలన యీ చిత్రపటాలు పాశ్చాత్య దేశాలలో ప్రచురింపబడే అవకాశాలు ఉన్నవనీ, అటువంటప్పుడు యీ తప్పు చిత్రపటాలు అలాగే పాశ్చాత్య దేశాలలో వంపిణీ కాగలవనీ సభ్యులు తమ ప్రసంగంలో అన్నారు.

ఈ అంశంపై యిదివరకు సభలో జరిగిన చర్చలలో అంశాలను శ్రీ దాస్‌చౌధురి, శ్రీ హెచ్. ఎం. పటేల్‌లు ఉదహరిస్తూ సోవియెట్ యూనియన్ కేవలం మామూలు మాటలే యిస్తూ వాటిని ఆచరణలో పెట్టకుండా ఉండటంలో గల ఆంతర్యాన్ని శంకించారు.

ఈ అంశాన్ని సమితిలో ప్రస్తావించాలని శ్రీ నాగ్‌చౌధురి చేసిన సూచనతో శ్రీ స్వరన్ సింగ్ ఏకీభవించక ఇటువంటి అంశాలను పరిష్కరించటానికి ఐక్యరాజ్యసమితి తగు ప్రదేశం కాదని అన్నారు.

ఈ అంశంపై జరిగిన 45 నిముషాల చర్చలో దాదాపు ప్రతిసారీ శ్రీ స్వరన్‌సింగ్‌కు స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఏలుమోడి అడ్డుపడుతూనే వచ్చారు. ఒక దశలో విదేశాంగ మంత్రికి అడ్డుపడకుండా ఆయనను మాట్లాడనివ్వండి అంటూ సభాపతి జోక్యం చేసుకోవలసి వచ్చింది.

స్వతంత్ర పార్టీ సభ్యులు పదేపదే అడ్డుపడటంతో విసుగుపుట్టి సోవియెట్ యూనియన్ అంటే ఉన్న కోపంతోనే ఏదో ఒక రకంగా ఆ దేశంపై తప్పు కట్టాలని మీరు ప్రయత్నిస్తున్నారని విదేశాంగమంత్రి అన్నారు.

1969లో ప్రచురితమైన సోవియెట్ విజ్ఞాన సర్వస్వంలో 280 పుటలు గల చిత్రపటంలో భారత్ భూభాగాలను తప్పుగా చూపటం జరిగింది.

ఈ విషయం భారత ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు, సోవియెట్ విదేశాంగ శాఖతో సంప్రదించటం జరిగింది. ఇది సాంకేతిక లోపమేనని, దానికి రాజకీయ ప్రాముఖ్యత లేదని సోవియెట్ యూనియన్ హామీ ఇచ్చింది. ఇట్టి చిత్రపటాలలో ఏమి ఉన్నప్పటికీ సోవియెట్ విధానంలో మటుకు మార్పురాదు అని సోవియెట్ యూనియన్ స్పష్టం చేసినట్లు శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

విజ్ఞాన సర్వస్వం ప్రచురణకు,పాశ్చాత్య సంస్థలో ఒప్పందం కుదిరినప్పటికీ, ఆ ప్రతులు విశేషంగా పంపిణీ అయిపోయినప్పటికీ సోవియెట్ యూనియన్ వైఖరిలో మటుకు మార్పు ఉండదని సోవియెట్ యూనియన్ చెప్పినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

కొత్త చిత్రపటాలు ప్రచురించేటప్పుడు, సోవియెట్ హామీని ఆచరణలో చూపవలసిందిగా భారత్ ఒత్తిడి చేస్తున్నట్లు శ్రీ సింగ్ అన్నారు.

ఢిల్లీ అధినాయక సభలో బేరసారాల ప్రశ్నలేదు

— పాక్ అధ్యక్షుడు భుట్టో స్పష్టీకరణ

కరాచి, మే 25 : వచ్చే నెలాఖరులో తాము ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని అధినాయక సమావేశం జరిపినప్పుడు పాకిస్తాన్ జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీకి వచ్చే ప్రశ్న లేదని పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో స్పష్టం చేశారు.

శ్రీ భుట్టో లాహోర్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ గత ఏడాది డిశంబరులో భారత్, పాక్‌ల మధ్య ఆయుధాలు తీల్చివేసే యుద్ధం జరిగిందని. ఉపఖండంలో సుస్థిరమైన శాంతిని సాధించే ఉద్దేశంతో ఇప్పుడు సంప్రతింపులు జరుగుతున్నవని అన్నారు. ఈ అక్యాన్ని సాధించడానికే తాను వచ్చే నెలలో ఢిల్లీ వెడుతున్నానన్నారు.

ఢిల్లీలో జరుగవలసిన సంప్రతింపుల గురించి పాక్ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోగోరుతున్నానని అనేక వేదికలపై ఈ సమస్యపై చర్చలు జరగాలని ఆయన చెప్పారు.

ఢిల్లీ అధినాయక సమావేశంలో చర్చించే విషయాలపై తాను ఇదివరకే తమ దేశంలోని నాయకులతోను, మాస్కో, పెకింగ్ తదితర రాజధానులలోని ప్రభుత్వ నాయకులతోను చర్చించానని అమెరికాతో కూడా ఈ విషయమై సంబంధాలు పెట్టుకున్నానని భుట్టో తెలియజేశారు.

ఢిల్లీ అధినాయక సమావేశంలో బేరసారాల ప్రసక్తి ఉండబోదని, యుద్ధం తాము వోడిపోయిన విషయం నాస్తవమని, అంతమాత్రాన దేశ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ఎలాంటి బేరసారాలు చేయబోమని భుట్టో పేర్కొన్నారు.

ఢిల్లీ అధినాయక సభకు ఇంకా తేదీలు నిర్ణయం కాలేదని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

తేదీల విషయమై భారత ప్రధానికి భుట్టో లేఖ వ్రాశారని, సహకారం కోసం విజ్ఞప్తి చేస్తున్నారని ఆ ప్రతినిధి తెలిపారు.

శ్రీ భుట్టో ఇంకా ఇలా చెప్పారు:

నేను ఢిల్లీ అధినాయక సమావేశానికి వెళ్లబోయే ముందు పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా దేశాలలో పర్యటించాలని సంకల్పించాను. ఈ పర్యటన ఎంతో ముఖ్యమైనదనీ, అవసరమని కూడా భావిస్తున్నాను.

భారత ఉపఖండంలో ప్రస్తుత పరిస్థితిని గురించి, పాకిస్తాన్ వైఖరి గురించి, అరబ్ దేశాల నాయకులకు వివరించడం వారి అభిప్రాయాలు తెలుసుకోవడం అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను.

పాకిస్తాన్ ఒక స్వతంత్ర దేశంగా నేనుకునేదీ, లేక స్వతంత్ర దేశంగా నేనుకునేదా నిర్ణయించుకోవలసింది భారతదేశమే. అన్ని సార్లు దేశాలతోను సత్సంబంధాలు కలిగి ఉండాలన్నదే నా అభిమతం, ఆ దేశాల ప్రాదేశిక సమగ్రతను పూర్తిగా గౌరవిస్తాము. ముస్లిము రాజ్యాలు పాకిస్తాన్ ఉత్తమ స్నేహితులు.

ప్రకటన

ఎస్. వి. ఎస్. ఎస్. వోరియంటల్ ఎలివేటరీపాటశాల నాగాయలంకలో పనిచేయుటకు అర్హత అనుభవంగల సెకండరీ గ్రేడు, సంస్కృత పండితులు కావలెను. దరఖాస్తు ఆహరుతేది 8—6—72. —కరస్పాండెంటు.

పుస్తకములు

ఇల్లు —ఇల్లాలు

ఇల్లాలు ఇంటికి దీపం. పతివ్రతగా, మాతృదేవతగా తన కర్తవ్యాన్ని నిర్వహించుకోడానికి పరికొత్త మాదరిచేసే సమగ్ర రచన. ప్రతి మాట్టీ ఆణిముత్యమై ఉంటుంది. ఉచిత ప్రతులకు పి. బి. నెం. 1588. సికింద్రాబాద్—3.

సవరణ వేలం ప్రకటన

ఆంధ్రపత్రికలో 14.5.72 తేదీన ప్రచురించిన వేలం ప్రకటన ఎం. పుక్‌రాజ సొకార్ 22.5.72 తేది చిత్తూరులో వేయు వేలం నిలుపుదల చేసి పదరు వేలమును 26.5.72 తేదీన ఉదయం 11 గంటలకు నాగలాపురం, బజారు వీధి. ఎం. జగ్‌రాజజైన్ వారి మిద్దెపైన బహిరంగముగా వేలం వేయబడును.

నటకల శ్రీరాములు సెట్టి,
ప్రభుత్వము అనుమతించిన వేలందారు,
12.6.144 బజారు వీధి, చిత్తూరు

ఘంటసాలగా పంచాయతి
టెండరు నోటీసు

R. O C. No.80/72 D/ 24.5.72

కృష్ణాజిల్లా దివి తాలూకా ఘంటసాల గ్రామ పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే యీ దిగువ ఉదహరించిన అయిటములకు 30—5—72వ తేది మధ్యాహ్నం గం 4ల వరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదేరోజు సాయంత్రం గం. 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున రాబడిన టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేయు వేళలందు తెలిసికొనవచ్చును.

ఏ నెం	టెండరు వివరములు	కట్టవలసిన ధరావతు
		రూ.
1.	చెత్తబండి (ఒంటెద్దు) కి టేకు కర్రతో చక్రములు తయారుచేసి ఇచ్చుట, ఇరుసు వేయుట.	50/—
2	ట్యూబ్‌వెల్ స్పేరు పార్టులు సప్లై చేయుట.	50/—

(సం) కె. సుబ్బారావు
కార్యనిర్వాహక అధికారి.

సవరణ

తండ్రయూరు స్పెషల్ ఫారెస్టు డివిజనుకు చెందిన, ఆడవల్లి డిపో వద్ద తేది 1972 మే 29, 30 లలో జరుగవలసి యున్న వేలం అమ్మకములు తేది 1972 జూన్ 8, 9, లలో ఉ 11 గంటల నుండి నిర్వహించబడునని యిందు మూలముగా ఎల్లరకు తెలియ పర్చడమైనది.

కె. ఎన్. [illegible],
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్,
తండ్రయూరు, తేది 12—5—72.

వేలం ప్రకటన సవరణ

అల్మండ్ మోహన్‌రాజ్ నెం. 8—1—180 బజారువీధి, తిరుపతి, లైసెన్స్ నెం.CGR14, వీరివద్ద కుదువపుంచిన నగలు వాయిదా పాలు అవ్వటివిన్ని, వానను తీసుకోపోని కుదువనగలను తిరుపతి, బజారు వీధి, నెం. 8—1—180 అంగడివద్ద 20—5—72 తేదీన ఉదయం 10 గం.కు బహిరంగ వేలం వేయబడు సదరు యేలమును కొన్ని కారణములవలన 21.7.72 తేదికి మార్పుడమైనది.

సటకల శ్రీరాములు సెట్టి
ప్రభుత్వము అనుమతించిన యేలందారు,
నెం.12—6—144, బజారువీధి, చిత్తూరు.

రోదసీ పరిశోధన, విజ్ఞానశాస్త్ర రంగాల్లో రష్యా, అమెరికాల మధ్య సహకారం

రెండు ఒప్పందాలపై మాస్కోలో సంతకాలు : క్రెమ్లిన్ నాయకులతో నిక్సన్ చర్చల కొనసాగింపు

మాస్కో, మే 25

రోదసీ పరిశోధనలు, శాంతియుత ప్రయోజనాలకు రోదసీ విజ్ఞాన యోగంలో సహకారానికి, శాస్త్రీయ, సాంకేతిక రంగంలో సహకారానికి ఉద్దేశించి రెండు ఒప్పందాలపై అమెరికా రష్యాలు నిన్న సంతకాలు చేసినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ తెలియజేసింది

రోదసీ పరిశోధనలో సహకారానికి సంబంధించిన ఒప్పందంపై శ్రీ నిక్సన్, శ్రీ కోసిగిన్‌లు సంతకాలు చేశారు.

శాస్త్రీయ, సాంకేతిక రంగంలో సహకారం ఒప్పందంపై అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ విలియం రోజర్స్, రష్యా శాస్త్రీయ, సాంకేతిక సంఘాధ్యక్షుడు శ్రీ వ్లాడిమిర్‌కిరివిన్ సంతకాలు చేశారు.

నిన్న క్రెమ్లిన్‌లో జరిగిన సోవియట్—అమెరికన్ అధినాయక చర్చలలో యూరోపియన్ సమస్యలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినవి.

రోదసీ సహకారం, రోదసీని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడంలో సహకారం, శాస్త్రీయ, సాంకేతిక రంగంలో సహకారంపై రెండు ఒప్పందాల మీద నిన్న సంతకాలు జరిగినవని టాస్ ప్రకటించింది.

ఉభయ నాయకులు తాము చేపట్టిన సమస్యలపై చర్చలు కొనసాగించారని, వ్యవహార పరిధిలో ఈ చర్చలు జరిగినవని మాత్రం తెలియజేయబడింది కాని చర్చల వివరాలు వెల్లడించబడ లేదు.

మొన్న లాంచనప్రాయంగా జరిగిన ప్రథమ అధినాయక సమావేశానంతరం సోవియట్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్, అమెరికా అధ్యక్షుడు నిక్సన్ అయిదు గంటలకు పైగా సుదీర్ఘ సమావేశాలు జరిపారు.

నిన్న జరిగిన సమావేశంలో సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీ, ప్రధాని కోసిగిన్ కూడా పాల్గొన్నారు. అమెరికా వైపున నిక్సన్‌తో పాటు రోజర్సు, కిసింగర్ పాల్గొన్నారు.

లాంచన ప్రాయమైన అధినాయక సభ ప్రయివేటు సమావేశాల ఫలితాలపై ఇంత వరకు అధికారికమైన ప్రకటన ఏదీ వెలువడక పోయినా ఈ నాయకులు ప్రపంచ సమస్యలపైన, అణ్వాయుధాల పరిమితి ఒప్పందానికి సంబంధించి వివాదాస్పదమైన అంశాలపైన చర్చలు జరిపారని, ఈ ఒప్పందంపై శుక్రవారం సంతకాలు జరుగ వచ్చునని విశ్వసించబడుతున్నది.

ద్వైపాక్షిక తదితర సమస్యలపై అధికార బృందాల చర్చలు కూడా కొనసాగుతున్నవి. వాణిజ్యం, ఆర్థిక సమస్యలకు సంబంధించిన ఒక పత్రం పై నేడు సంతకాలు జరగవచ్చునని భావించబడుతున్నది.

—:o:—

1968లో సమ్మెచేసిన తాత్కాలిక సిబ్బంది జీత భత్యాలు

త్వరలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 25 . 1968లో జరిగిన సమ్మెలో పాల్గొని, తరిమివేతకు గురి ఉద్యోగులు పొందిన తన తాత్కాలిక ఉద్యోగుల జీత భత్యాల సమస్యపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని దోపిడీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్‌మిర్ధా నిన్న లోక్‌సభలో చెప్పారు.

ఈ సమస్యపై సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు ననుసరించి ఒక నిర్ణయానికి రావడంలో జరుగుతున్న విపరీతమైన జాప్యాన్ని గూర్చి శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ఫిర్యాదు చేయగా, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 1968లో సమ్మె చేసిన వారికేకాక ఇతర తాత్కాలిక సిబ్బందికి కూడా వర్తిస్తుందని శ్రీ మిర్ధా సమాధానం చెప్పారు.

సుప్రీంకోర్టు తీర్పుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం స్వతంత్రంగా ఒక నిర్ణయానికి రాజాలదా ? అని శ్రీ ఎ. బి. వాజపాయ్ అడిగారు.

ఈ సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని శ్రీ మిర్ధా సూచించారు.

విజయవాడ పురపాలక సంఘ సభ్యులతో మంత్రి శ్రీ భాట్టంచర్చ

విజయవాడ, మే 25 :

మొన్న సాయంత్రం విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి విజయవాడ పురపాలక సంఘ సభ్యులతోను, టెయిర్మన్ డా. గడ్డె పూర్ణచంద్రరావుతోను కెనాల్ గెస్ట్ హౌస్‌లో పాటశాలల అభివృద్ధి సభ కంపై చర్చించారని తెలుస్తోంది. ఈ సమావేశానికి మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రసాదరావు కూడా హాజరైనారు. ఈ సమావేశములో మంత్రి విజయవాడలో గత అనేక సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆడిటోరియం విషయం ప్రస్తావించి తిరుపతి దేవస్థానంవారు దీని నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న అంశాన్ని కూడా పురపాలకవర్గముతో చర్చించారని తెలియవచ్చింది.

మునిసిపాలిటీ వారికి దేవస్థానంవారు తమ సంసిద్ధతల లేఖ ద్వారా ఈ వరకే తెలిపి ఉన్నారు. అయితే దానికి పురపాలక సంఘం సమాధానం తెలియవలసియున్నది. నిన్నటి సమావేశంలో మంత్రి దేవస్థానంవారి సభకానికి పురపాలకసంఘం యొక్క ఆమోదాన్ని తెలుసుకున్న కృష్ణా శాఖాధిపతి సభ్యులలో ఎక్కువమంది కొన్ని షరతులకు లోబడి సదరు ఆడిటోరియం నిర్మాణాన్ని దేవస్థానం వారికి అప్పగించడానికి సూత్రప్రాయంగా అంగీకరించారని తెలియవచ్చింది. ఈ నెల 31న మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం చర్చకు రావచ్చును.

ప్రభుత్వంచే ముడిజనుము వాణిజ్యం నిర్వహణ

మంత్రిశుక్లా వెల్లడి: కనీసమద్దతు ధరనిర్ణయం: ఆంధ్రలో నార మిల్లు నెలకొల్పే సంకల్పం

న్యూఢిల్లీ, మే 25 : దేశంలో ముడి జనపనార వాణిజ్యం స్వాధీనానికి ప్రభుత్వం నిర్ణయించిందని లోక్‌సభలో విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పారు.

ముడి నార కొనుగోలు భారీఎత్తున జరుపడానికి చట్టబద్ధమైన కనీస మద్దతు ధరలను నిర్ణయించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మిశ్రా ప్రకటించారు.

రెండు వారాలలో ప్రకటించనున్న చట్టబద్ధమైన కనిష్ఠ ధరలు అన్ని రకాలకు, అన్ని సెకెండరీ, ప్రాథమిక మార్కెట్‌లకు వర్తిస్తాయి. రానున్న పంట కాలంలో ఆర. లక్షల బేళ్ల నారను ప్రభుత్వ నార వాణిజ్య సంస్థ కొనుగోలు చేస్తుంది.

జనపనార పండించే రైతులకు ప్రభుత్వము కలుగజేయదలచిన రక్షణలను శ్రీ మిశ్రా ప్రకటించారు. శ్రీ బి. కె. దాస్‌చౌదరి ప్రస్తావించిన అరగంటకు చర్చకు మంత్రి సమాధానం చెప్పారు.

చాలా కాలంగా నిర్లక్ష్యం చేయబడిన జనపనార పండించే రైతుల ప్రయోజనాలను పరిరక్షించవలసిందిగా శ్రీ చౌధురి, శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, శ్రీ ఎం. సి. దగా శ్రీ త్రిదిబ్ చౌధురిలు కోరారు. గిట్టుబాటు ధర కనీసం క్వింటాలుకు రెండు వందల రూపాయలుగా ఉండాలని శ్రీ చౌధురి చెప్పారు.

నార పండించే రైతులకు లభ్యం కావలసిందంతా లభ్యమయే విధంగా ప్రభుత్వము చూడదలచిందని శ్రీ మిశ్రా అన్నారు.

నారకు సంబంధించి దేశంలోని వాణిజ్య మంతా స్వీకరించదలచామన్నారు. నార వాణిజ్య సంస్థనారు ఆరు లక్షల బేళ్ల నారను కొనుగోలు చేస్తారన్నారు. గత సంవత్సరం కొన్ని వేల బేళ్లను మాత్రమే ఖరీదు చేయడం జరిగింది.

శాఖవారి కొనుగోలు కేంద్రముల ద్వారాను, సహకార సంఘం ద్వారాను, అలాంటి లేని చోట్ల ప్రయివేటు ఏజెన్సీల ద్వారాను కొనుగోలు చేస్తారు. అలాంటి చోట్ల ప్రయివేటు ఏజెంటులు కొనుగోలును ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే సాగిస్తారు.

నార నిల్వలు ఉంచడానికి తగిన గోదాములు ఏర్పాటు జరిగింది. అవాంతర నిల్వల విషయం కూడా జనపనార వాణిజ్య సంస్థ చూస్తుంది.

బీహార్ అస్సాం, ఒరిస్సా, త్రిపుర, ఆంధ్రలలో అయిదు ఆధునిక నార మిల్లులను నెలకొల్పాలన్న సంకల్పం ప్రభుత్వంకు కలదన్నారు.

ప్రత్తి పండించే రైతులను ప్రత్తి వాణిజ్య సంస్థ సంరక్షిస్తున్నట్టే నార రైతుల ప్రయోజనాలను నార వాణిజ్య సంస్థ పరిరక్షిస్తుందన్నారు.

—:o:—

మెదక్ జిల్లా గ్రామంలో పోలీసు కాల్పులు

పంచాయతీ సభ్యుల అపహరణ నేపథ్యంగా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 : మెదక్ జిల్లా జనవల్లి గ్రామంలో పోలీసు కాల్పులను యితరం లెక్క చేయకుండా ఒక గుంపు మొన్న పంచాయతీ సర్పంచ్‌కి వ్యతిరేకులైన ఇద్దరు పంచాయతీ సభ్యులను ఎత్తుకు పోయినట్లు నిన్నిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

పంచాయతీ సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించబడిన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్ల కోసం మొన్న నారాయణఖేడ్ నుంచి పోలీసులు ఎనకపల్లి వెళ్ళారు గ్రామస్థులు పోలీసులపైన, పంచాయితీ సభ్యులపైనా రాళ్ళు రువ్వారు.

పోలీసులు లాఠీఛార్జి చేసినా ప్రయోజనం లేక, ముందుగా హెచ్చరించి కాల్పులు జరిపారు. గుంపులో ఎవరూ గాయపడలేదు. గుంపుమాత్రం పారిపోతూ దుర్భాషలాడుతూ సర్పంచ్ వ్యతిరేకులైన ఇద్దరు సభ్యులను తీసుకుపోయారు.

గ్రామస్థులు రాళ్ళు రువ్విన సంఘటనలో ఒక పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టరు, ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. గాయపడిన వారిని నారాయణఖేడ్ ఆసుపత్రిలో చేర్చారు

—:o:—

జమ్మూ వద్ద కొండచరియ కూలి నలుగురి మృతి

జమ్మూ, మే25: మొన్నరాత్రి జమ్మూ—శ్రీనగర్ జాతీయ రహదారిపై దిగ్‌డోల్ వద్ద కొండచరియ కూలి ట్రక్కుపై బడిన సందర్భంలో నలుగురు వ్యక్తులు మరణించారు.

ఈ ట్రక్కులో వున్న గొర్రెలు, మేకలు కూడా చనిపోయినట్టు ఇక్కడ పోలీసు కంట్రోలు రూంకు అందిన సమాచారం తెలుపు తున్నది.

ట్రక్కులో ప్రయాణం చేస్తున్న మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని రాంబన్ వద్ద ఆసుపత్రిలో చేర్చారు. మరణించిన వారిలో డ్రయివరు, క్లీనర్ కూడా వున్నారు.

క్యాంగ్‌ట్రి తీర ప్రాంతాలపై దక్షిణ వియత్నాం నౌకా దళం దాడి

తీవ్ర ప్రతిఘటన అనంతరం కమ్యూనిస్టుల వెనుకంజ: 133 మంది మృతి

సైగాన్, [illegible] : కమ్యూనిస్టుల ఆధీనంలో గల క్వాంగ్‌ట్రి రాష్ట్రం తీరాలపై దక్షిణ వియత్నాం నౌకాదళం తీవ్రంగా కాల్పులు జరిపాయి. ఈ దాడులను గట్టిగా ప్రతిఘటించిన అనంతరం వందలాదిగా కమ్యూనిస్టు దళాలు వెనుకంజ వేస్తున్నాయి.

నిన్న జరిగిన ఈ దాడిలో 133 మంది కమ్యూనిస్టులు మరణించారని, రెండు రష్యన్ తయారీ ట్యాంకులు ధ్వంసమయినాయని తెలియ వస్తున్నది.

నౌకాదళం విమానాలద్వారా, నౌకల ద్వారా భూభాగం పైన తమ దాడిని మూడు విధాల ప్రారంభించి అమెరికా నుత్తమ నౌకాదళానికి చెందిన విమానాలు నౌకలు భూభాగంపై దాడి జరిపాయి. 56 రోజుల క్రితం కమ్యూనిస్టులు ముందడుగు వేసిన తరువాత జరిపిన దాడి యిది.

హ్యాకు దక్షిణంగా గల ప్రభుత్వ రక్షణలను ధ్వంసం చేయాలనుకున్న మూడు వేల మంది ఉత్తర వియత్నాం సైన్యాలను బంధించడానికి సైదాడి ఉద్దేశించబడింది.

భూభాగంపై ఉత్తర వియత్నాం సైనికులు వందల సంఖ్యలో తిరోగమించడంతోకాస్టర్లు మొదట గల తీవ్ర ప్రతిఘటన చల్లారింది.

భూభాగంపై కిలో మీటరు దూరం చొచ్చుకు వచ్చిన అనంతరం నౌకలు తీరం దక్షిణంగా పోయాయి. సాయంత్రానికి ఒక కుగ్రామం ప్రాంతానికి చేరాయని మళ్ళీ తీవ్రమైన కాల్పులు జరిగాయని నివేదిక తెలియ చేస్తున్నది.

ఒక చోట సముద్ర తీరాన ఉత్తర వియత్నాం వారి ఆరు రాకెట్ పాతరలను నౌకా బలగం కనుగొన్నది. వాటిని సముద్రం పాలు చేయడం జరిగింది.

స్ట్రీట్‌విత్‌అవుట్‌జాయ్ అని పిలువబడే ప్రాంతంపైన నౌకాదళాలు నావలతో హెలికాప్టర్లతో దాడులు జరిపాయి.

నౌకాదళాలకు హెలికాప్టర్లు, నౌకలు రక్షణము కలుగ చేశాయి. కాంగ్‌ట్రీ నగరానికి తూర్పుగా ఎనిమిది కిలో మీటర్ల దూరంలో ఈ దాడి జరిగింది.

మైచాన్ నది వద్ద మూడవ దాడి జరిపారు.

ఒక అమెరికా హెలికాప్టర్ కూల్చి వేయబడింది. అందలి సిబ్బంది మరణించారు.

దాడిలో పాల్గొంటున్న నౌకలు, హెలికులు వందల సంఖ్యలో తిరోగమించడంతోకాస్టర్లు అమెరికా నౌకా దళానికి చెందినవి.

ఆగ్నేయాసియా తటస్థీకరణపై నిబంధదేశాల సభ చర్చ

కౌలాలంపూర్, మే 25 . ఆగ్నేయాసియా తటస్థీకరణ సమస్యను. శాంతి మండలంగా ఆ ప్రాంతాన్ని ప్రకటించే అంశాన్ని వచ్చే ఆగస్టులో జార్జిటవున్‌లో జరగనున్న నిబంధ రాజ్యాల విదేశాంగమంత్రుల సభ అజెండాలో చేర్చించడంలో మలేసియా నేడు విజయం సాధించింది.

గత నవంబర్‌లో అయిదు ఆసియన్ దేశాలు కౌలాలంపూర్‌లో చేసిన ప్రకటన నిబంధ రాజ్య మాత్రాలను ధృవీకరించేదిగాను, హిందు మహా సముద్రాన్ని శాంతియుత, అణ్వస్త్ర రహిత మండలంగా చేయాలన్న లుసాకా ప్రకటనను సమర్థించేదిగాను వున్నదని నిబంధ రాజ్యాల సన్నాహక సంఘాన్ని ఒప్పించ చేయడంలో మలేసియా విజయం పొందగలిగింది.

ఆగస్టులో జరిగే నిబంధ దేశాల సమావేశానికి అజెండా రూపొందించడానికి ఆ దేశాల ప్రతినిధులు నిన్న యిక్కడ సమావేశమయ్యారు.

జార్జిటవున్‌లో జరిగే సమావేశంలో విదేశాలు, చైనా, దక్షిణాఫ్రికా, మధ్య ప్రాచ్యంలో సంఘటనలు చర్చకు రాగలవని నిన్న సమావేశానంతరం మలేసియా ప్రతినిధి ఇబ్రహీం చెప్పారు.

చైనా, రష్యాలలో నిక్సన్ పర్యటనలో, చిన్న దేశాల పై దాని ప్రభావాన్ని గురించి కూడా చర్చ జరుగగలదని ఆయన అన్నారు.

భారత్‌చే సూపర్ సానిక్ విమానాల తయారీ

—మంత్రి శ్రీ విద్యాచరన్ శుక్లా వివరణ

న్యూఢిల్లీ, మే 25 : హెచ్. ఎస్. 24 సమూనాకు కొన్ని మెరుగులు దిద్దడం కొన్ని ఎగార్పులు చేయటం ద్వారా దేశంలోనే సూపర్ సానిక్ విమానాన్ని తయారు చేయగలమనే ఆశాభావంతో భారత దేశం ఉన్నది.

రక్షణశాఖ సలహా సంప్రదింపుల పార్లమెంటు సభ్యుల సంఘంలో రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ విద్యాచరన్‌శుక్లా పై విధంగా వివరించారు.

విమానం సామర్థ్యాలను అనేక రకాలుగా మెరుగు పరచగల మంచి ఇంజను కోసం తాము చూస్తున్నామన్నారు.

1978 నాటికి భారత నౌకాదళానికి ఆరు యుద్ధ నౌకలు తయారు కాగలవన్నారు. అవి ల్యాండరు వర్గానికి చెందినవిగా ఉంటాయి. అవి దాడి చేయడానికి, రక్షణకు కూడా ఉపయోగిస్తాయి. పరిశోధన విస్తరణ పథకం రూపొందిస్తున్నట్లు రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు డా: బి. డి. చౌదరి చెప్పారు. పరిమితమైన ఆర్థిక వనరులతో ఎయిరోనాటిక్స్, రాడార్లు, మిసైలీలు, యుద్ధ సామగ్రులకు సంబంధించినంత వరకే పరిశోధన అభివృద్ధి కృషి పరిమిత మవుతున్నది. నౌకల, భాగాల సమూనాలను రూపొందించడంలోను తయారీ మందకొడిగా సాగుతున్నందుకు సభ్యులు ఆందోళన వ్యక్తపరచారు.

ప్రభుత్వం, ప్రయివేటు రంగాలలో పరిశ్రమల ప్రగతిపై నౌకా తయారీ కార్యక్రమం ప్రగతి కొంత వరకు ఆధారపడి ఉన్నదని రక్షణ మంత్రి శ్రీ జగజ్జీవనరామ్ చెప్పారు. చాలా భాగాలు మొదటి సారిగా తయారవుతున్నాయి. దేశంలోనే ఉత్పత్తిని అధికం చేయాలన్న ఆకాంక్షవల్ల మొదటి యుద్ధ నౌకను ఈ సంవత్సరం జూన్ మూడవ తేదీలోగా పూర్తి గావించడం సాధ్యం కాలేదు. ఈ అనుభవంతో రెండవ మూడవ నౌకలను త్వరలో పూర్తి కావించడం సాధ్యం కావచ్చు.

దేశంలో సమూనాలను రూపొందించే సామర్థ్యాన్ని పెంపుదల చేయడానికి కృషి జరుగుతున్నదని రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ చెప్పారు. అది సాధించ గలిగితే మన్నికమైన యుద్ధ నౌకల నిర్మాణంలో చాలా వరకు స్వశక్తిపై ఆధారపడ వచ్చు.

కాల్పుల విరమణ తరువాత కాలంలో సాయుధ బలగాలలో మృతి చెందిన వారికి వికలాంగులయిన వారికి పెన్షనరీ అవార్డులు ప్రయోజనాలు సమకూర్చే ఉదారమైన పథకం పర్తిస్తుందని శ్రీ జగజ్జీవనరామ్ చెప్పారు.

భర్తలను కోల్పోయిన సైనికుల భార్యలకు డిశంబరు, జనవరి జీతాలు యిస్తారు. అన్ని సందర్భాలలో సన్నిహిత వారసులకు పెన్షను మంజూరు చేయడం జరిగింది.

ఒరిస్సాలో ఆదివాసి బాలికల విక్రయంపై సమగ్ర దర్యాప్తు

లోక్‌సభలో మంత్రి కె. సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 25 : ఒరిస్సానుంచి ఆదివాసి బాలికల విక్రయం జరిగినట్లు వచ్చిన వార్తలపై గూడచారి శాఖ గట్టి దర్యాప్తు జరపాలని ప్రభుత్వము ఉత్తర్వు చేసినట్లు దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న తెలిపారు.

ఇది ప్రతి పౌరునికి క్రోధాన్ని కలుగజేసే విషయంగా శ్రీ పంత్ అభివర్ణిస్తూ, గూడచారి విభాగం నివేదిక అందిన తరువాత నేరాన్ని అదుపులో పెట్టడానికి తగు చర్యలు తీసుకోనబడగలవని లోక్‌సభకు హామీ ఇచ్చారు

ఈ సమస్యను గురించిన వాస్తవ విషయాలను తెలుసుకోవడానికి గూడచారి విభాగం దర్యాప్తు తోడ్పడగలదని ఆయన అన్నారు. ఈ సంఘటనలలో 2 వేల మంది బాలికలు చిక్కుకున్నట్లు వార్తాప్రతికలు, సభలోని కొందరు సభ్యులు పేర్కొనగా, కొద్దిమంది బాలికలు మాత్రం చిక్కుకున్నట్లుగా ఒరిస్సా ప్రభుత్వము పేర్కొన్నది.

ఇటువంటి వార్తలపై కేంద్రం పట్టించుకోకుండా ఉండబోదని, ఈ వార్తలొస్తేనటనే రాష్ట్రప్రభుత్వముతో సంప్రదించడం జరిగిందని ఆయన అన్నారు.

అయితే కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య రాజ్యాంగ రీత్యా గల అధికారాల విభజనపై తాను దాడి జరుపజాలనన్నారు.

బ్రైలదిళ్ళ ఇనుపఖనిజం కర్మాగారం వద్ద ఒక సంఘటనకు సంబంధించిన వివరాలను ఆయన తెలియజేస్తూ, కొందరు ఉద్యోగులు గిరిజన మహిళలు కొందరిని తమ ఇంట పని మనుష్యులుగా పెట్టుకుని, వారిని లోబరుచుకొన్నారని, ఫలితంగా 88 మంది అక్రమ సంతానం జన్మించారని అన్నారు.

ఒక అధికారి దొరపై 97 మంది ఉద్యోగులు తర్వాత ఆ బాలికలను వివాహం చేసుకున్నారని, మిగతా ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో మూడో వంతు ఆ బాలికల పోషణకు ఇవ్వవలసిందిగా కోరడం జరిగిందని ఆయన చెప్పారు.

గంజాం జిల్లాలో మరొక సంఘటనలో ఒక అధికారి ఒక బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించడం, అయినపై 'డిపార్టుమెంట్ రీత్యా' చర్య తీసుకొనబడిందని ఆయన చెప్పారు.

గిరిజన ప్రజల స్థితిగతులను మెరుగు పరచడానికి ప్రభుత్వము తలపెట్టిన వివిధ పథకాలను శ్రీ పంత్ సూచించారు.

త్రిపురనుంచి కొందరు గిరిజనులను తరిమివేశారన్న ఆరోపణను ఆయన ఖండిస్తూ, బంగ్లాదేశ్‌నుంచి 56 మంది బెంగాలీయేతర ముస్లిములు త్రిపురలోకి ప్రవేశించారని, వారిలో 15 మందిని వెనుకకు పంపివేయడం జరిగిందని చెప్పారు.

కోయంబత్తూరులో మహిళల ప్రదర్శన

జిల్లా వ్యవసాయదారుల సంఘం నిర్ణయం

కోయంబత్తూరు, మే 25 : ఇక్కడి జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట మహిళల 25వ నిరసన ప్రదర్శన ఒకరోజు కోయంబత్తూరు జిల్లా వ్యవసాయదారుల సంఘం మొన్న రాత్రి తీర్మానించింది.

మొన్న సత్యాగ్రహం చేస్తున్న మహిళలు 26మందిని పోలీసులు అరెస్టు చేసినందుకు నిరసనగా ఈ ప్రదర్శన జరపాలని నిర్ణయించారు.

మొన్న రాత్రి పోలీసులు స్త్రీలపై దమనకాండ జరపడం పట్ల కార్యనిర్వాహక సంఘం అధ్యక్షుడు శ్రీ సి. నారాయణస్వామి, రాష్ట్ర వ్యవసాయదారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణస్వామి గౌండర్‌లు తమ ప్రకటనలలో ఖండించారు.

మందుగుండు పాతర్ల నిర్మూలన

ఉత్తరవియత్నాం ప్రజల కృషి

పారిస్, మే 25: ఉత్తర వియత్నాం దేవులో అమెరికా నాటిన మందుగుండు పాతర్లను ఉత్తర వియత్నాం ప్రజలు సైనిక నిపుణుల మార్గదర్శకత్వం క్రింద వేగంగా నిర్మూలించి వేస్తున్నారని పారిస్ శాంతి చర్చల్లోని హనోయ్ ప్రతినిధి లీడన్ దో నిన్న ఇక్కడ తెలియజేశారు.

మందు గుండు పాతర్ల మూలంగా ఉత్తర వియత్నాంకు సైనిక సామగ్రి సరఫరా ఆగిపోలేదని ఆయన వెల్లడించారు.

ఐరోపా భద్రతపై హెల్సింకీలో విస్తృత చర్చలు జరిగే సూచన

మాస్కో, మే 25 : మాస్కో, వార్సాలలో బాన్ ఒప్పందాలను ఇటీవల పశ్చిమజర్మనీ ధృవపరచడం వల్ల యూరోపులో ఉద్రిక్తత తగ్గిందని, ఇది త్వరలో బహుశా హెల్సింకీలో ఐరోపా భద్రతపై విస్తృత చర్చలకు దారి తీయవచ్చునని అమెరికా, రష్యాలుగుర్తించినట్లు ఉభయ పక్షాల ప్రతినిధులు నిన్న చెప్పారు.

జూన్ 3న పి. సి. సి ల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

న్యూఢిల్లీ, మే 26 : రెండు రోజుల పాటు జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశానంతరం జూన్ 3న ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం జరుగుతుంది.

పార్టీ కార్యక్రమం అమలు, సంస్థా వ్యవహారాలను గురించి చర్చ జరపడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

1948 ఇండియన్ ఎలెక్ట్రిసిటి (సప్లయి) చట్టము, సెక్షన్ 29 క్రింద ప్రకటన

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు ఒక ముసాయిదా పథకమును రూపొందించినదని యిందుమూలముగా తెలియపర్చడమైనది. డొంకరాయివద్ద లోయర్ సీలేరు మెయిన్ రిజర్వాయరు నందు నిల్వయున్న ప్రధాన పీటని విద్యుత్ ఉత్పత్తికి మొదట వినియోగించి దరిమిలా పవర్ కెనాల్‌కు వదలుట ఈ పథకములో పెన్‌స్టాక్ ఇన్‌లెట్ మరియు పవర్ కెనాల్ స్లూయిస్‌లకు కామన్ లీడింగ్ ఛానల్, ట్రాష్‌రాక్ స్ట్రక్చర్ మరియు ఇన్‌లెట్ డాము యొక్క ఆక్సిస్ యొక్క డవున్‌స్ట్రీములో 61 మీటర్లు (200 అ) వద్ద ఏర్పాటు చేసిన 200 మెగావాట్ల జనరేటింగ్ సెట్టునుఏర్పాటుచేయుటకు ఒక పెన్‌స్టాకు కలిగియుంటుంది.

పవర్ హౌస్ ఆంధ్రప్రదేశ్ గ్రిడ్‌కు సంవత్సరమునకు 112.5 MKWH విద్యుత్ సరఫరా చేయగలదు. దీని ద్వారా గ్రాస్ రెవెన్యూ కింద సుమారు. 66 లక్షలుగా వుండ వచ్చును. ఎలక్ట్రికల్ పనులతో సహా ఈ పథకమును పూర్తి చేయుటకు రు. 500 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది. పర్సంటేజి రిటర్న్ ఒకకిలోవాట్‌కు 9.2 ఖర్చుఅవుతుందని భావించబడింది. ఇన్‌స్టాల్‌డ్ కెపాసిటీ రు. 2000 —

ఈ పథకము విషయమై ఏ వ్యక్తిగాని ఆసక్తి కలిగి యున్నట్లయితే ఈ నోటీసు ప్రకటించిన రెండు నెలలలోపుగా తమ సూచనలను సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్ వారికి దాఖలు చేయవచ్చును. గడువు తేదికి తర్వాత వచ్చునవి పరిశీలించబడవు. గడువు తేది తర్వాత ఎట్టి మార్పులు లేకుండానే లేక వచ్చిన సూచనలు అవసరమైనవని తోచినవి పరిశీలించి అట్టి సవరణతోగాని



ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.05 మ. 12.30 సా. 7.05 ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

శనివారం మే 27

హైదరాబాద్—ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సుప్రభాతం 6.45 వాద్యసంగీతం 7.04 కార్యక్రమ వివరణ 7.15 రాజలక్ష్మి నరసింహా 7.45 చిత్రసీమ 8.20 విజయనారదవరి

మ. 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 రాజలక్ష్మి నరసింహ 2.10 చిత్రసీమ 2.30 బాలానందం

సా. 5.30 లలితసంగీతం 6.30 గ్రామ సీమలు 7.00 అనగ అనగ 7.15 ఇల్లాలి 7.30 లలితసంగీతం 7.45 వార్తావాహిని 8.00 చిత్రసీమ 9.15 నాటిక 10.00 అ. బా. సంగీత కార్యక్రమము 11.04 ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 7.05 లలిత సంగీతం 7.35 ఫిల్మ్‌గానే 8.10 చిత్రసీమ 9.00 అమీర్ ఖాన్

మ. 2.00 వాద్యసంగీత 2.20 ఫిల్మ్ గానే

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.10 నాటిక 7.20 ఫిల్మ్‌గానే 7.35 సాహిత్య పరిచయము 7.50 వారం వారం 8.05 సుప్రభాతగీత 8.25 ప్రాదేశిక సంగీత 9.00 ఫిల్మ్‌గానే 9.30 నైరంగ్ 10 0 ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సుప్రభాతం 6.45 వాద్యసంగీతం 7.15 రాజలక్ష్మి నరసింహా 7.45 చిత్రసీమ 8.00 యువ వాణి 9.15 హిందీ బ్రేక్— నాటిక 10.00 అ. బా. సంగీత కార్యక్రమము 11.04 ప్రసార సమాప్తి.

చిత్రతరంగిణి

సా. 5.30 హైదరాబాద్‌వలె 5.55 స్థానిక ప్రకటనలు 6.15 సంప్రదాయసంగీతం 6.30 కల్పనం 6.55 కబుర్లు 7.15 పంట సీమలు 7.45 వార్తావాహిని 8.00 యువ వాణి 9.15 హిందీ బ్రేక్— నాటిక 10.00 అ. బా. సంగీత కార్యక్రమము 11.04 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీత స్రుతం 7.25 వాద్యసంగీతం 7.35 సంగీత పాటం 7.45 ద్వారం వెంకటస్వామి నాయుడు కథలు 9.04 చిత్రగానం

మ. 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 జగ్మాక్షిసిద్ధర్ 12.50 గీతవాంఛరి 1.04 జగ్మాక్షిసిద్ధర్ 1.30 చిత్రగానం 2.10 వాద్యగోష్ఠి 2.30 ఎస్. భువనేశ్వరి 3.30 ఎస్. భువనేశ్వరి 5.04 వేణువు 6.55 చిత్రగానం 8.15 మెల్లిపై 8.20 గోష్ఠి 8.30 అన్నిపై 9.15 వాద్యసంగీతం 9.30 కీ 10.00 అ. బా. సంగీత కార్యక్రమము 11.04 ప్రసారసమాప్తి.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది జిల్లాలలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వార పత్రిక మరియు భారతి ను వారి స్వంత బాధ్యతపై విక్రయించు టకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
పర్లాకిమిడి	శ్రీకాకుళం
ద్వారపూడి	తూర్పుగోదావరి
ముంబాయి	పరంగర్
మహబూబాబాద్	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

నేటినుండి విజయవాడ ... శేష్‌మహల్‌లో

మొజాయిక్ టైల్స్

కరణ్యాలు పట్టణమునందు నోబుల్ టైల్సు కంపెని వారిచే తయారు చేయబడుచున్న పలురంగులలో లభించు మొజాయిక్ టైల్స్ కు ఈ క్రింది జిల్లాలకు వ్యాపార అనుమతికను, రిటైలిటు కట్టుటకు స్వామిత్వగల ఏజెంట్లు కావలయును.

1. కరణ్యాణి 2. కడప
3. అనంతపురం 4. నెల్లూరు
5. శ్రీకాకుళం జిల్లా 6. మచిలీపట్నం జిల్లా

వివరములకు: వెల: 75రూ

శ్రీ పద్మసుందరి & కం.
40—441 D స్టేషన్‌రోడ్. కర్నూలు (ఆం. ప్ర.)



నేడు రాత్రి 9—30 గంటలకు వివిధభారతిలో 'గుమ్మడి' గారి వ్యాఖ్యానంతో 'మంచిరోజులు వచ్చాయి' రేడియో కార్యక్రమం వినండి.

గంటల పంచాంగం

శ్రీపరీధావి సం. నిజ వైశాఖ శుద్ధ చతుర్దశి శుక్రవారం

1972వ సం. మే 26 శుక్రవారం శుక్ర: శుద్ధ చతుర్దశి: 24.00, స్వాతి: ఉ.10.46 వర్జ్యం: సా. 5.02 మొదలు 6.50 వరకు.

1972 వ సం. మే 27 శనివారం ఆ: శు. పౌర్ణమి: ఉ. 7.47, విశాఖ: మ. 1.38, వర్జ్యం: సా. 6.05 మొదలు 7.52 వరకు.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొనరించిన
నడుమర యత్నియము తన మనంబునకగు దా
నొడులకు నవి సేయుకునికి
పడాయణమను పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి నం నిజ వైశాఖ శుద్ధ చతుర్దశి శుక్రవారం

పంచాయతీరాజ్ సంస్కరణలు

—:o:—

పంచాయతీరాజ్య చట్టంలో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విషయాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్య శాఖా మంత్రి శ్రీ హయగ్రీవాచారి పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు. ఆ మార్పులు లేక సంస్కరణలు ఎట్లా ఉండగలవో గూడా సూచనప్రాయంగా ఆయన తెలియచేస్తున్నారు. ఆయన తెలుపుతున్న విషయాలనుబట్టి కొన్ని కొన్ని అంశాలు తెలుస్తూ వస్తున్నాయి. (1) పంచాయతీ వ్యవస్థలో పెత్తందారీ, భూస్వామ్యవర్గాల పలుకుబడి, ప్రజాస్వామ్యానికి తగ్గేట్లు చేయడం. (2) పంచాయతీలు, సమితులు, జిల్లాపరిషత్తుల ఎన్నికలు ఎక్కువ వ్యవధి లేకుండా మూడుసరకాల సంస్థలకు వరుసగా కొద్దిరోజుల వ్యవధిలో జరిగేట్లు చూడడం. (3) పంచాయతీరాజ్య వ్యవస్థలో అధికారులకు, అనధికారులకు అధికారాలతోపాటు బాధ్యతలు ఉండటం. (4) చట్టంలో సవరణలు జరిగినప్పుడు జిల్లా అభివృద్ధి మండలులు రద్దు కావడం, (5) ఈ అన్నిటికంటే మించి పంచాయతీ సమితులు సమర్థవంతంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి, బలిహీన వర్గాల శ్రేయస్సును యిలోధికంగా తోడ్పడడానికి అనువుగా ఈ మార్పులు ఆ చట్టంలో జరుగుతాయి.

అసలు రాష్ట్రంలో పంచాయతీ రాజ్య వ్యవస్థలో ఎటువంటి మార్పులు, సంస్కరణలు అవసరమో పరిశీలించి, తగు సిఫార్సులు చేయడానికి శ్రీ నరసింహం అధ్యక్షతను రాష్ట్ర ప్రభుత్వం పూర్వం ఒక సంఘాన్ని నియమించి ఉంది. ఆ సంఘం ఇంకా తన నివేదికను సమర్పించలేదు. సెప్టెంబరులో ఆ నివేదిక అందవచ్చునని శ్రీ హయగ్రీవాచారి చెబుతున్నారు. మరి ఈ [illegible] మార్పులను గురించిన [illegible] ఇట్లా వ్యాఖ్యానించ [illegible] శేషం ఏమిటో తెలియు [illegible]. పంచాయతీ సంస్థ [illegible] గుడం లేదన్నది అంద [illegible] షయమే. అందువల్ల [illegible] చించవలసిన అసలు విషయం [illegible] ఎందుకు సరిగ్గా పని చేయడం లేదన్నది. ఈ విషయాన్ని శ్రీ నరసింహం సంఘం పరిశీలనచేస్తూ ఉంటే ఉండవచ్చు. అందువల్ల వారి నివేదిక వచ్చేదాకా ఈ సంస్థల పని తీరును గురించి ఎవరికీగాని సుస్పష్టంగా తెలియదు. ఆ నివేదిక కోసం వేచి ఉండటం ఒక మంచి పని.

[illegible]లోగా ఈ సంస్థ అనుగుణించి కొన్ని మాటలు చెప్పుకోవచ్చు. [illegible] సంస్థలు గ్రామానికి దగ్గరనుంచి జిల్లా స్థాయి వరకూ బిగించారే గాని, వానికి నిజమైన అధికారాలేమీ పెద్దగా లేవు. ఇంగ్లీషు వారి కాలంలో ఈ రకం సంస్థలు నడచిన పద్ధతికి ఇప్పుడు పంచాయతీరాజ్య సంస్థలు నడుస్తున్న పద్ధతికి తేడా ఆట్టే కన్పించడం లేదు. వీటిలో ఒక విధమైన ద్వంద్వప్రభుత్వం సాగుతూ వుంటుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ పరోక్షాధికార వ్యవస్థలుగా పరిణమించి ఊరుకున్నాయి. అంతే గాని, స్థానిక ప్రభుత్వ ఉపకరణాలుగా పరిణమించలేదు.

అసలు వీనిని ఆదిలో దేశంలో అధికార వికేంద్రీకరణ సూత్రం క్రింద ఆలోచించి నిర్మాణం చేశారు. తీరా అమలులో స్థానికము, అధికారము రెండూ లుప్తమై పోయినాయి. అని పట్టి నేతి బీరకాయ వ్యవస్థలుగా రూపొందాయి. అయినా ఇబ్బంది లేదు. రైతులలో కక్షలకు, తగాదాలకు ఆలవాలమై పోయినాయి. ఇప్పుడు శ్రీ హయగ్రీవాచారి—అధికారాలు, బాధ్యతలు అంటున్నారు. అట్లా అంటున్నప్పుడు ఆ అధికారాల స్వరూపము, బాధ్యతల స్వరూపము సుస్పష్టంగా తెలియవలసి ఉంటుంది. ఆటువంటివన్నీ ఆ చట్టాన్నే సవరించినప్పుడు తెలియవచ్చు. కాని, ఈ సవరణలు చేసేప్పుడు ఈ సంస్థలకు స్థానిక సంబంధమైన స్వపరిపాలనను పూర్తిగా అప్పగించని పక్షంలో, అవి ఉండి ప్రయోజనం ఉండదు. ప్రజలకు అధికారంలో గాని, బాధ్యతల నిర్వహణలో గాని, పరిపాలనలో అనుభవము మొదలైనవి కలగవు. ఇట్లా స్థానిక సంస్థలకు పరిపాలన బాధ్యతలను నిక్కువ చేయడం అంటే అధికారంలో ఉంటున్న వారికి ఆది నుంచీ గూడా విచిత్రమైన భయం ఏదో అవహించి పని చేస్తూ వస్తున్నట్లు కన్పిస్తుంది. ఆ స్థానిక సంస్థలకు తగిన ద్రవ్యాధారపు వనరులు సుస్పష్టంగా లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వపు గ్రాంట్లు అనే సంభావనల మీద అవి ఆధారపడుతూ ఉండటం మొదలైన పద్ధతిలో ఈ సంస్థలు పడిపోతున్నాయి. ఈ స్థితి అంతా చూడగా జనం మీద, ఆ జనం స్థానిక సంస్థలకు ఎన్నుకునే ప్రతినిధుల మీద రాష్ట్ర ప్రభుత్వం అంత నమ్మకంతో వ్యవహరిస్తున్నట్లు కన్పించదు. విచిత్రం ఏమంటే, ఈ అపనమ్మకం ప్రారబ్ధ ప్రాతిపదిక అయి—అనగా కార్యం అంటూ లేకముందే కారణం లోనే ఆ శంక ఇమిడి ఉంటూ, అసలు అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని బహు విధేపాలకు లోను చేస్తూ వస్తున్నది. ఆ కారణం చేతనే ఈ సంస్థలు సరిగ్గా నడవడం లేదు. ఆ సంస్థలలో అధికారం తన్నది లేక, అధికార భ్రాంతి మాత్రమే సారభూత విషయం అయినందువల్ల, ఆ సంస్థలు — [illegible]శకు వర్గాల పద్ధతి— శీర్షాసన యోగంలో పడి పని చేయలేక పోతున్నాయి. ముందు ఈ స్థితిని సవరించడం అన్నది ప్రధాన సూత్రం కావలసిఉంది. అలా అయితే, అన్ని సంస్కరణలు పని చేస్తాయి. లేకపోతే పని చేయవు.

—:o:—

యుగోస్లావియా, రష్యా సంబంధాలు

సమానత్వ ప్రాతిపదికగా వుండాలని టిటో ప్రకటన

బెల్‌గ్రేడ్, మే 25: యుగోస్లావియా, రష్యాలమధ్య సంబంధాలు యుగోస్లావియా ఇతరదేశాలమధ్య సంబంధాలు సమానత్వం ప్రాతిపదికగా వుండాలని అధ్యక్షుడు టిటో పునరుద్ఘాటించారు.

శ్రీ టిటో మొన్నరాత్రి బెల్‌గ్రేడ్ టెలివిజన్‌లో మాట్లాడుతూ మేరా దేశానికి ఉన్నగానూ వుండడానికి ఏ దేనినూ అంగీకరించరాదన్నారు.

నేడు 80 వ జన్మదినోత్సవం జరుపుకొంటున్న శ్రీ టిటో వచ్చే నెల ప్రథమార్థంలో రష్యాను సందర్శించనున్నారు.

కమ్యూనిస్టు స్థావరాలపై నౌకా వైమానిక దాడులు

దక్షిణ వియత్నాం సైన్యం ప్రకటన: హ్యూనగరం ప్రాంతంపై వత్తిడి తగ్గించే ప్రయత్నం

సైగాన్, మే 25: హ్యూనగరం ఉత్తర ప్రాంతంలో ప్రభుత్వ దళాలపై కమ్యూనిస్టు దళాలు వత్తిడి తీవ్రతను తగ్గించటానికై, కమ్యూనిస్టు దళాలు ఆక్రమించిన ప్రాంతాలపై దాడులు జరిపిన అవసరం దక్షిణ వియత్నాం నౌకాదళ దళాలు తిరిగి స్వస్థావరాలకు బయలు దేరాయి.

దక్షిణ వియత్నాం నౌకాదళ దళాల వైమానిక నౌకా దాడులు సాగించాయట. దెబ్బతీసే దాడులుగా అభివర్ణింపబడుతున్న యీ కార్యక్రమంలో 263నుండికమ్యూనిస్టులువధింపబడినట్లు సైనిక వర్గాల వారు చెబుతున్నారు.

మే 15వ తేదీన క్వాంగ్ ట్రీ రాష్ట్రం పడిపోయిన దరిమిలా, యీ వారం మొదట్లో సైగాన్ ప్రాంతంలో కమ్యూనిస్టులతో జరిగిన భీకర పోరాటంలో 550 మంది కమ్యూనిస్టులను తుడిచిపెట్టినట్లు, 34 టాంకులను ధ్వంసం చేసినట్లు ప్రభుత్వ దళాలు చెబుతున్నాయి.

కమ్యూనిస్టు దళాలు దాడి జరుపుతున్న మధ్య పశ్చిమ పీఠభూమిలో పోరాటం సాగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. సైగాన్‌కు 90 కిలోమీటర్ల దూరంలో గల ఆన్‌లాక్ సమీపంలో యీ పీఠభూమి గలదు.

హెలికాప్టర్, టిప్‌డిన్ నగరాలపై నిట్టనిలువుగా విమానాలు జరిపిన దాడులలో అనేక మంది పౌరులు మరణించినట్లు ఉత్తర విదుల్పు నేడు ప్రకటించింది.

అమెరికా విమానాలు బుద్ధిపూర్వకంగా అనేక సార్లు ప్యాక్టరీలపై దాడులు జరిపినట్లు ఉత్తర వియత్నాం విదేశాంగశాఖ ఒక ప్రకటనలో విమర్శించింది.

బీడీ ఆకుతోగల లారీ దగ్ధం

వరంగల్లు జిల్లా గ్రామంలో ఉగ్రవాదుల దుశ్చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25: వరంగల్లు జిల్లా ములుగు పోలీసు స్టేషన్ పరిధిలో గల పడ్డిగుడా, మద్దులగుడా గ్రామాల మధ్య ఈ నెల 22వ తేదీనబీడీ ఆకు తీసుకు వెడుతున్న ఒక లారీని ఉగ్రవాదులు అటకాయించి లారీని, బీడీ ఆకును తగులబెట్టినట్లు నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

లింగాల నుండి ఏర్రా గ్రామానికి బీడీఆకు ఎగుమతి అవుతుండగా ఈ సంఘటన జరిగింది. మొత్తం 60 వేల రూపాయల ఆస్తి నష్టపడినట్లు అంచనా. లారీ, దానిలోని బీడీ ఆకు పూర్తిగా తగులబడి పోయాయి.

ములుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం ఆ ప్రాంతంలో గాలింపుచర్యలుచేస్తున్నారు.

కర్నూలులో పెళ్లిళ్ల రద్దీ

మేళాల, పురోహితుల కొరత

కర్నూలు, మే 25: కర్నూలు పట్టణంలో వివాహాల హడావిడి హెచ్చుగా ఉంది. ఈ రోజున దాదాపు 150 వివాహాలు అయినా జరిగి ఉంటాయి అని మీమాంసతో అంచనా.

ఒక్క ముహూర్తంలో ఇన్ని వివాహాలు కావడంతో అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమైనాయి. మేళాలు తగినన్ని అభ్యంకావలేదు. పట్టణంలో అందుబాటులో ఉన్న సన్నాయిలు చాలవు. అలాగే పట్టణంలో తగినంతమంది పురోహితులు అభ్యంకాలేదు. ఒక పురోహితుణ్ణి ఒక చోటి నుంచి మరొక చోటికి బలవంతాన లాక్కుపెళ్లిన సంఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాలలో పురోహితుడు లేకుండానే లగ్నాలు ముగింపు చేసిన ఉదాహరణలు కూడా ఉన్నాయి.

జాతీయ సమైక్యతపై ఉపాధ్యాయ శిక్షణ శిబిరం

హైదరాబాద్, మే 25: కేంద్ర—అడ్మిరల్ ఆర్. డి. కటారి, పూజా సౌరాష్ట్రాధిపతి, నేడిచ్చట జాతీయ సమైక్యతపై అంతర్రాష్ట్రీయ ఉపాధ్యాయ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

నాగాలాండ్ నుంచి అన్ని రాష్ట్రాల నుంచి 76 మంది టీచర్లు ఈ శిబిరానికి వచ్చారు. జాతీయ విద్యా పరిశోధక—శిక్షణ సంస్థ ఆధ్వర్యాన పదిరోజులు ఈ శిబిరం నిర్వహించబడుతుంది.

ఆర్.టి.సి. ప్రదర్శనలు

1వ పేజీ తరువాయి

టి. సి. రూట్లలో ఇతర బస్సులు నడపడం ఎట్లా ఆర్. టి. సి. కి కల్గుతున్న నష్టాన్ని ఎదుర్కొనా పూహించుకోవచ్చునని ఆయన అన్నారు.

పరిస్థితి ఇలా ఉండగా ఆర్. టి. సి. ఉద్యోగుల వేతనాలు, అలవెన్సులు చాలా కారణం నుంచి యథాలభ్యంగా ఉండబడినవని వేతనాలను 1970 మే ఒకటవ తేదీ నుంచి సవరించవలసి ఉన్నదని, ఇప్పటికి సంవత్సరం నుంచి పేస్కేలు మెయింటు, యూనియన్‌కు మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నవని దాని యూనియన్‌తో ఒప్పందానికి రావడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని శ్రీ గౌడ్ ఆరోపించారు.

ప్రజల అవసరాలు తీర్చే చిన్న పత్రికల ఆవశ్యకత

ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25: దేశంలో సామాన్య ప్రజల అవసరాలు తీర్చి, వారికి అందుబాటులో ఉండగల చిన్న వార్తా పత్రికల ఆవశ్యకత చాలా ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ ఇక్కడ చెప్పారు.

హైదరాబాద్— ఎక్కో అనే పాయింట్ కాలం దినపత్రిక (ఇంగ్లీషు)కు ప్రారంభోత్సవం చేస్తూ, హైదరాబాద్ నగరంలో ఒక మంచి జాతీయ దినపత్రిక అవసరం కూడా చాలా ఉన్నదని ఆయన చెప్పారు. ఇప్పుడు రాజధానిలో ఉన్న పత్రికలు ప్రజల అభిరుచులకు అనుగుణంగా పని చేస్తున్నప్పటికీ, అవి తమ దృష్టిలో అప్రమాణికంగా ఉన్నవని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ పత్రిక బాగుగా అభివృద్ధి చెంది ఆదుకునబడిన అన్ని వర్గాల అభ్యుదయం కోసం మరింత కృషి చేయాలని శ్రీ పరిసింహారావు కోరారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్—ఎక్కో నిష్పక్షపాతంగా నిర్భయంగా తన కర్తవ్యాన్ని నిర్వహించగలదనే ఆశాభావం వ్యక్తపరిచారు.

నవధార సంచధార కర్మాగారాల శాఖా మంత్రి శ్రీ రాజారాం, క్రీడా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామరావు, ఖాదీ బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి, మాజీమంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు, పలువురు శాసనసభ్యులు, అధికారులు, అనధికారులు ఈ సభకు హాజరైనారు.

ప్రారంభంలో ఈ పత్రిక యజమాన్యం తరపున స్వాగతం చెప్పారు.

విద్యుత్ సప్లయిపై ఆంక్షలు రద్దు

విజయవాడ, మే 25: సినిమాల పైన హోటళ్ల పైన, లోటెన్‌షన్ సప్లయి పైన పని చేసే విద్యుత్ పరిశ్రమల పైన, 1000 కిలో వోల్టుల హైటెన్షన్ సప్లయితో పని చేసే పారిశ్రామిక సంస్థల పైనా విద్యుచ్ఛక్తి వాడకం పై విధింపబడిన ఆంక్షలు రద్దయినట్లు నేడిక్కడ తెలియవచ్చింది. చిన్న పరిశ్రమలు హోటళ్లు, సినిమాలు మున్నగు వ్యాపార సంస్థల పై యీ నెల 19 నుంచి ఆంక్షలు విధింపబడగా, 1000 కె. వి. హైటెన్షన్ సప్లయి పై కోత రద్దు 20 నుంచి జరిగినట్లు తెలుస్తోంది. అయితే సినిమాల్ కంపెనీలలాంటి పెద్ద తరహా పరిశ్రమలు అవసరమైన హైటెన్షన్ విద్యుత్ సరఫరా పై యింకా ఆంక్షలున్నట్లుతెలుస్తోంది. ఆంధ్ర 'గ్రిడ్' పరిస్థితి మెరుగైందని యీ ఆంక్షలు క్రమేణా పూర్తిగా రద్దు అని కాగలభావింపబడుతున్నది.

చైనాతో వాణిజ్యం కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 25: భారత్—చైనాల మధ్య వాణిజ్యం కొనసాగాలని భారత ప్రభుత్వం సూచించిందని, అయితే దీనికి చైనా నుంచి సమాధానం లేదని విదేశాంగ శాఖలో డిప్యూటీ మంత్రి నేడు లోక్‌సభలో శ్రీ ఆర్. ఎస్. పాండే, శ్రీ డి. కె. పాండాల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

దక్షిణాఫ్రికా విశ్వవిద్యాలయంనుండి మొత్తం ఆఫ్రికన్ల బహిష్కరణ

సమితిసంఘం తీవ్రంగా గర్హించాలనిభారత్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, మే 25: దక్షిణాఫ్రికాలోని టర్‌లూప్ విశ్వవిద్యాలయం నుండి మొత్తం ఆఫ్రికన్ విద్యార్థులను బహిష్కరిస్తూ అక్కడి పైవారిటీ తెల్ల జాతిప్రభుత్వం తీసుకున్న చర్యను అతి తీవ్రంగా నిరసించాలని ఐక్యరాజ్యసమితి జాతి విచక్షణ ప్రత్యేక సంఘం సమావేశంలో భారత్ విజ్ఞప్తి కోరింది.

విద్యార్థులు తమ డైరీయందు, నల్లజాతి విద్యార్థుల సమైక్యతను ఉద్దేశించే దక్షిణాఫ్రికా విద్యార్థి సంఘం ప్రణాళికను తొలగించాలని విశ్వవిద్యాలయం రెక్టార్ జారీ చేసిన ఆదేశాన్ని విద్యార్థులు తిరస్కరించటంతో, ఆశియా జాతులు, నల్లజాతులు గల ఆఫ్రికా జాతుల విద్యార్థులను మొత్తంగా విశ్వవిద్యాలయం నుండి బహిష్కరించారు.

రెక్టార్ ఆదేశాలను విద్యార్థులసంఘటితంగా వ్యతిరేకించారు. విశ్వ విద్యాలయంలోనికి పోలీసులు లాఠీలతోను, కుక్కలతోను ప్రవేశించి ప్రదర్శకులను చెదరగొట్టారు. దీనితో విశ్వవిద్యాలయంలో తీవ్రతరమైన ఆందోళనలు సాగాయి.

దక్షిణాఫ్రికా అల్ప సంఖ్యాక తెల్లజాతి ప్రభుత్వం ఆరాచకాలను సమితి ప్రత్యేక సంఘం ఎదుటకు తెచ్చినదా. అహ్మద్ ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న విభజించి పాలించు అన్న విధానం విఫలమైనదనటానికి యిది నిదర్శనమని, జాతి విచక్షణకు వ్యతిరేకంగా ఆఫ్రికన్‌లు సమైక్యంగా నిలబడగలరనటానికి యిది నిదర్శనమని అన్నారు.

—:o:—

మునిసిపాలిటీచే పంపుల తొలగింపు

బకాయిదారుల్లకై అధికార చర్య: పౌరుల ఆందోళన

విజయవాడ, మే 25: నీటి కొళాయిల పన్ను బకాయి కట్టని వారి యింటి పంపులను మునిసిపాలిటీవారు తీసివేయటం జరుగుతున్నది. నోటీసులు జారీ రాకుండానే యీ పంపులను తొలగించటం జరుగుతున్నది అని కొందరు పౌరులు ఫిర్యాదు చేస్తున్నారు.

నీటి కొళాయిల పన్ను బకాయిలు నగరంలో 19 లక్షల రూపాయల దాకా వుండగా రు. 10 లక్షలు వసూలు చేయగలిగామని, తత్మూలి వసూలు చేయటానికి పౌరులకు నోటీసులు పోస్టు ద్వారా జారీ చేసి ఆటుతరువాతనే పంపులు తీసివేయడం జరుగుతున్నది అని అధికారులద్వారా తెలుస్తోంది. కొళాయిపన్నురు. 3 ల వసూలు వ్యవహారం కోర్టులో వున్నందువల్ల మునిసిపాలిటీవారు గత మూడేళ్లుగా వసూళ్లు చేయలేకపోయినట్లు, యిప్పుడు ఆ వ్యవహారం తేలినందున మూడు సంవత్సరాల బకాయి మొత్తం ఒక్కసారిగా ఒక ఉద్యమంగా వసూళ్లు సాగుతున్నాయని అధికారులు అంటున్నారు. మండుటెండా కాలంలో మూడేండ్ల బకాయి ఒక్కసారి కట్టకపోతే పంపులు తొలగించివేయటం దారుణం. ఈ బకాయిని నాలుగైదు వాయిదాలపై వసూలు చేయటం పౌరుల శ్రేయస్సు దృష్ట్యా పురపాలక సంఘం యొక్క కర్తవ్యమని పలువురు భావిస్తున్నారు. తిరిగి కనెక్షన్ పొందటానికి 4 రూపాయల వ్యయమే కాస్తచ్చును కాని వస్తు మొత్తం ఒక్కసారి కట్టడం సామాన్యులకు తలమించిన బరువు అన్నది నిర్వివాదాంశం.

—:o:—

పత్రికలకు ధర పుటల నిబంధన

న్యూఢిల్లీ, మే 25: వార్తా పత్రికలకు ధర—పుటల షెడ్యూల్ ప్రవేశ పెట్టే విషయం ప్రభుత్వం మరుకుగా పరిశీలిస్తున్నది.

నేడు రాజ్యసభలో సమాచారశాఖలో ఉప మంత్రి ఈ విషయాన్ని శ్రీ జి.ఎస్. అంటూ, మరి 17 మంది సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంలో వెల్లడించారు.

విదేశ ద్రవ్యాన్ని పొదుపు చేయాలన్న లక్ష్యంతో, అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించిన పిమ్మట పత్రికలకు పరిమితులు గరిష్ఠ పరిమితి పెట్టాలన్న నిర్ణయం జరిగిందని కూడా మంత్రిణి శ్రీమతి నందినీ సతపతి చెప్పారు.

గంగాధరరావు తెలిపారు.

పోయినేడాది 660 మంది మాత్రమే పాల్గొన్నారని యీ ఏడాది ఆంధ్ర, మద్రాస్, మైసూర్, ఒరిస్సా, ప.బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, దక్షిణ తూర్పురైల్వే మండలాలవారు యీ ఏడాది రెట్టింపు సంఖ్యలో పాల్గొంటున్నారని నిర్వాహకులు చెప్పారు. ఈ పోటీలలో ముఖ్య అతిథులుగా శ్రీయుతులు పి. భోజారావు, పి. భండారీలు పాల్గొంటారు. 28వ తేదీనాడు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ విజేతలకు మెడికప్పులు బహూకరణోత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

తూర్పు జర్మనీకి గుర్తింపు: భారత ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలన

న్యూఢిల్లీ, మే 25: తూర్పుజర్మనీని దవ్యరీత్యా గుర్తించటం గురించి భారత ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు లోక్‌సభలో నేడు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

తూర్పు జర్మనీ, పోలెండు, సోవియట్ యూనియన్‌లతో చేసుకున్న ఒప్పందాన్ని పశ్చిమ జర్మనీ పార్లమెంటు ధృవీకరించిందని కాబట్టి తూర్పు జర్మనీని గుర్తించటానికి యింకా ఏమి అవరోధం వున్నదని శ్రీ ఇంద్రజిత్ గుప్త అడిగారు.

పలాని విషయం జరిగితేనే తూర్పు జర్మనీని భారత్ గుర్తిస్తుందని భారత ప్రభుత్వం ఎప్పుడూ చెప్పలేదని కూడా శ్రీ సింగ్ అన్నారు.

శ్రీహరిసింగ్‌కుపదేశాంగమంత్రి సమాధానం చెబుతూ తూర్పు జర్మనీని గుర్తించబోమని భారత్ ఎప్పుడూ చెప్పలేదన్నారు. తూర్పు జర్మనీతో సంబంధాల అభివృద్ధి, ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు యూరప్‌లో శాంతి సుస్థిరత్వం, భారత్ జాతీయ శ్రేయస్సు మొదలైన అంశాలను పరిశీలించిన తరువాత తూర్పు జర్మనీని గుర్తించటం జరుగుతుందని అని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

పోయిన నెలలో ఇద్దరు సభ్యులు గల తూర్పు జర్మనీ ప్రతినిధి వర్గం భారత్‌లో పర్యటించిన సమయంలో గుర్తింపు సమస్య తలయెత్తిందని ఆయన అంగీకరిస్తూ, ప్రపంచ ఆరోగ్య సంస్థలో తూర్పు జర్మనీకి సభ్యత్వంకై ప్రచారం చేయటానికే ఆ ప్రతినిధివర్గం ఢిల్లీ వచ్చినట్లు తెలిపారు.

బొగ్గుగని కార్మికుల వేతన సంఘం అవార్డు అమలుకు చర్యలు

దేశ రక్షణ నిబంధనల వినియోగానికి ప్రభుత్వం యోచన: కేంద్ర కార్మికమంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 25: బొగ్గుగని కార్మికుల వేతన నిర్ణయ సంఘం అవార్డునుపూర్తిగా అమలు పరచేందుకు దేశరక్షణ నిబంధనలను వినియోగించే విషయం కేంద్ర ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నది.

అసన్‌సోల్ బొగ్గుగనుల సమ్మె జరిగే ప్రమాదాన్ని గూర్చి నేడు లోక్‌సభలో వచ్చిన ఒక ప్రశ్నకు కార్మికమంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ సమాధానమిస్తూ, ఈ విషయం చెప్పారు.

శ్రీ సమర్‌గుహ తదితరులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ ఖాదిల్కార్ ప్రత్యుత్తరమిస్తూ, సమ్మెను నివారించేందుకు ప్రారంభించిన రాజీ చర్చలు "మంచి వాతావరణంలో" కొనసాగుతున్నవని ఆయన తెల్పారు.

కార్మికులు కోరుతున్న వాటిలో పెక్కు కోరికలు—హామీలుగా ఉండే కరువుభత్యం, బోనస్ మొదలైనవి—వేతన సంఘం అమలులో ముడిపడి ఉన్నాయి.

వేతన సంఘం అవార్డును పూర్తిగాఅమలు చేయకుండా ఆపివుంచుకుంటున్న బొగ్గు పరిశ్రమ సైఖరిని ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు మంత్రి కూడా విమర్శించారు.

శ్రీ సమర్‌గుహ మాట్లాడుతూ కార్మికుల సహనాన్ని పూర్తిగా దెబ్బతీశారనీ, విజ్ఞప్తులు, అభ్యర్థనలు, రిజర్వేషన్ నిరాహారదీక్షలు నిరర్థకమయ్యాయనీ అన్నారు.

అవార్డులను తప్పనిసరిగా అమలు జరుపవలసి వచ్చేట్లు ప్రభుత్వం చేయాలని శ్రీయుతులు ఆర్. ఎస్. శర్మ, ఇంద్రజిత్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఖాదిల్కార్ ప్రత్యుత్తరమిస్తూ ఇంతవరకు వేతన సంఘాలు చట్టబద్ధమైనవి కాక పోవడం ఒక చిక్కుగా ఉన్నదనీ, ఇక మీదట వేతన సంఘాలు చట్టబద్ధంగా ఏర్పడేటట్లు చూడదలచుకున్నామనీ అన్నారు.

మిగతా అన్ని ప్రయత్నాలు విఫలమైనందున బొగ్గుగని కార్మికుల వేతన సంఘం అవార్డు అమలుకు దేశరక్షణ నిబంధనలను వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా ఆయన తెల్పారు.

కార్మిక సంఘాలలో ఒకటైన హింద్ మిజ్దూర్ సభ సమ్మె నోటీసు ఇచ్చిందనీ, దరిమిలా ఐ. ఎన్. టి. యు. సి., ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు. కూడా సమ్మె నోటీసుపై సంతకాలు చేశాయనీ, వచ్చే నెల 12వ తేదీ నుంచి సమ్మె ప్రారంభం అవుతుందని కార్మిక మంత్రి వివరించారు.

విజయవాడలో రైల్వే టోర్నమెంట్లు ప్రారంభం

వివిధరాష్ట్రాలనుంచి 11 వందల మంది క్రీడాకారుల ఆగమనం

విజయవాడ, మే 25: దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు1066 మంది పాల్గొంటూ ఉన్న దక్షిణ మధ్యరైల్వే యిన్‌స్టిట్యూట్ 5వ వార్షిక క్రీడల పోటీలు నేటి ఉదయం ఇక్కడ స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ దక్షిణ మధ్యరైల్వే స్టేడియంలో ప్రారంభమైనాయి. డివిజనల్ ఇంజినీర్ శ్రీ కె. సంతానం వీటికి ప్రారంభోత్సవం చేశారు.

నాలుగు రోజులపాటు జరిగే ఈ పోటీలలో 240 టేబిల్ టెన్నిస్ టీములు180 క్యారమ్స్ జట్లు, 48 బాల్‌బాడ్‌మింటన్ టీములు 13వాలీబాల్ టీములు 8 ఫుట్‌బాల్ టీములు పాల్గొనబోతున్నట్లు ఇన్‌స్టిట్యూట్ చెయిర్మన్ ఆర్. వెంకటరావు, కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణల ప్రోత్సాహంతో ఏర్పాట్లు జరుగుతున్నట్లు టూర్నమెంటు కార్యదర్శి శ్రీ కె. గంగాధరరావు తెలిపారు.

పోయినేడాది 660 మంది మాత్రమే పాల్గొన్నారని యీ ఏడాది ఆంధ్ర, మద్రాస్, మైసూర్, ఒరిస్సా, ప.బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, దక్షిణ తూర్పురైల్వే మండలాలవారు యీ ఏడాది రెట్టింపు సంఖ్యలో పాల్గొంటున్నారని నిర్వాహకులు చెప్పారు. ఈ పోటీలలో ముఖ్య అతిథులుగా శ్రీయుతులు పి. భోజారావు, పి. భండారీలు పాల్గొంటారు. 28వ తేదీనాడు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ విజేతలకు మెడికప్పులు బహూకరణోత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

లేఖలు

కృష్ణాజిల్లాలో చౌక డిపోలు

ఆర్యా,

కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతములో గత 4 సం. నుండి అతివృష్టి, అనావృష్టిలకు గురియై ఆహార పంటలు పూర్తిగా దెబ్బతినినవి. గత సంవత్సరము జొన్న పంట, మెక్కర, కంది పూర్తిగా పైర్లు మొత్తం రైతు చేతికి రాకనే మాడిపోయినవి. గత సంవత్సరము ప్రజాప్రతినిధుల ఆందోళన ఫలితముగా చౌక డిపోలను ఏర్పాటు చేసి తీవలను అదుకొనిరి. కాని గత సంవత్సరము పైర్లు బాగుపడినందున యీ సంవత్సరము వర్షకారు రైతులకు తిండి గింజలు లేక, పశుగ్రాసము లేక, ప్రజలు పశువులు అల్లాడి పోవుచున్నారు. తినుటకు తిండి, త్రాగుటకు నీరు, పనులు లేక ఘోర పరిస్థితులు లోనై యీ ప్రజలను కాపాడుట ప్రభుత్వ కనీస ధర్మమై యున్నది. మంచినీరు త్రాగైనా బ్రతుకుదామంటే నాలుగు రోజులనగా నీరున్నట్టు పడగాల్పులవల్ల బావులలోని నీరు యింకి పోయినది. యీ దిగువ సూచనలను ప్రభుత్వము వెంటనే అమలు జరుపవలసి నదిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

1. ప్రతి ప

'హంతకులు—దేవాంతకులు 'లో రాజసులోచన

ఊటీలో అక్కినేని, వాణిశ్రీ

సూర్యభగవానుని ధాటికి తట్టుకోలేక మన తారలలో చాలా మంది హిల్ స్టేషన్లకు వెళతారు.

జగపతి ఆర్ట్ పిక్చర్సు బంగారు బాబు రంగుల చిత్రం అవుట్‌డోర్ షూటింగు మే 1 నుండి 22వరకు వూటీ, వూనూర్ ప్రాంతాలలో జరిగింది. దసరాబుల్లోడు నటీ రాజేంద్రప్రసాద్, నాగేశ్వరరావు, వాణిశ్రీ, రాజబాబు, రమాప్రభ, రామకృష్ణ పద్మనాభం, రమణారెడ్డి, డైరెక్టర్ అప్ పోటోగ్రఫీ, యస్. వెంకటరత్నం పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్నిపొందండి. ఎక్స్ సెక్సువల్ లిస్టు, గుప్త రోగ నిపుణులు మీ సంప్రదించండి 22 సంవత్సరాల అనుభవం డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) నరము, నరములు బలహీనత చికిత్త ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరములు బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ. 8.00 నుండి 1.00 వరకు సా 4.00నుండి రా 9.30వరకు

ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితము

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3. ఫోన్: 74658

హెడ్ ఆఫీసు : మొదటి అంతస్తు, పెయింట్ మేరీస్‌రోడ్ మనోహరటాకీస్‌వద్ద సికింద్రాబాద్ ఫోన్ 72184)

విడుదలైన చిత్రాలు

శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం

జంధ్యాల రూపిస్తాల కృష్ణ

పూర్ణిమా పిక్చర్సువారి శ్రీ కృష్ణాంజనేయ యుద్ధంచిత్రంలోమనకిఫిలాసఫీతోపాటు సామరస్యంకూడాపిసిస్తుంది. ఆంజనేయుడుఏకపత్నీవ్రతుడైన శ్రీ రామచంద్రుడే దేవుడు కాని బహుపత్నీవ్రతుడైన శ్రీ కృష్ణుడు అవేవాడలానే దేవుళ్లే అని ప్రచారం చేసుకోడం మొదలైంది. వీరిద్దరి మధ్య వైరానికి నారదుడు చేసిన బీజం యిది. చివరకు శ్రీ కృష్ణుడు రుక్మిణిని తీసుకొచ్చి సీతగా మార్చి తాను రాముడనని అవతారం మార్చానని సంజాయిషీ యిచ్చుకుంటే తప్ప ఆంజనేయుడు శాంతించలేదు. సీతారామాంజనేయుల మధ్య వేయుద్ధం ఒకసారి జరిగింది. అలాంటిది కృష్ణుడితో ఆంజనేయుడి కి యుద్ధం జరగటం కేవలం తెనుగు నాటక కర్తల కల్పనయేననుకోనక్కర లేదు. యుగధర్మం మార్చుకు అలవాలమన్నదే యీ చిత్రం చెప్పే పాటం. తాండ్ర సుబ్రహ్మణ్యం రచన చేసిన యిదే పేరు గల నాటకం యీసినిమాకు మూలం.

అయితే యిందులో సత్యభామా కృష్ణుల రొటీన్ ప్రేమకలాపం కొంత ఎక్కువగా చేర్చారు. పౌరాణిక గాథలలో యిదివరకు అంత ఎక్కువ గా చిత్రీకరింపబడని చిన్న చిన్న ప్రహసనాలను చిత్రీకరిస్తే బాగా రాణిస్తాయి. ఇందులో సాందీపుని కుమారుని పుదంతం గురుశిష్యుల గర్వభంగం అలాగే బలరాముని గర్వభంగం, నారదునికి ఆంజనేయుని అభయం మున్నగు ఘట్టాలు చాలా రక్తికట్టాయి. నరకాసురుని వధను కూడా కొంత వివరంగా చిత్రీకరించారు. ఏచిత్రం ఏమిటంటే మారడుని సహోదరుడుతో శ్రీ కృష్ణుడే అడించిన నాటకంగా కొన్ని ఘట్టాలుండటం చేత శ్రీ కృష్ణుడిపైకి ఆంజనేయుడు వచ్చినప్పుడు రాజసినంత ఉత్కంఠత లేదు. ఏది ఏమైనా యీ చిత్రం తెనుగు వారు పౌరాణికాభిమానులు ప్రథమ స్థానంలో పుంటున్నారన్నదిఅన్నత్యాన్ని మరోసారి రుజువు చేసింది. సెట్టింగు అన్నీ భారీ ఎత్తున నిర్మించారు. పాంగులలఅన్నీ వ్యయ ప్రయాసలకోర్చి అమర్చారు. పౌరాణికమంటే పుండవలసిన స్థాయి పాండవనం నటులలో చూపించారు. చిత్రం ఆద్యంతం ఒక ప్రమాణాన్ని కాపాడుకుంది.

పూర్ణిమా పిక్చర్సు వారి యీ చిత్రశుద్ధికి ధైర్యానికి తెనుగు ప్రేక్షకుల ఆదరణ తప్పక లభించాలని ఆశిస్తాము. తారాబలం కూడా యీ చిత్రానికి చాలా ఎక్కువ వున్నది. బలరామునిగా ఎస్. వి. రంగారావు, లౌకిక రుక్మిణిగా, సాందీపునిగా నాగయ్య మొదలైన వారు నటించటం ప్రత్యేకర. ముఖ్య పాత్ర అయిన ఆంజనేయునిగా రాజనాల ప్రశంస నీయమైన ఉచ్చారణను ప్రదర్శించి యీ పౌరాణిక పాత్రకు న్యాయం చేకూర్చారు. కృష్ణునిగా ఎన్. టి. రామారావు సంగతి వేరే చెప్పనక్కర లేదు. సత్యభామగా వాణిశ్రీకి యిది మొదటి ఛాన్సు. సముద్రాల జూనియర్ డైలాగులు ఉన్నత ప్రమాణంలో వున్నాయి. పద్యాలు, పాటలు పుష్కలంగా వున్న యీ చిత్రం సకుటుంబంగా చూసి ఆనందించదగ్గ చిత్రం దర్శకుడు సి. యస్. రావు రచయిత సముద్రాల యీ చిత్రం ద్వారా మన కళికాలాన్ని కూడా కొంత వివరించటానికి చేసిన ప్రయత్నం విఫలం కాలేదు.

సంగీతం టి. వి. రాజు, కామిరా జి. కె. రామయ్యకు ప్రత్యేకగా అభినందనీయం పడకారి ఈ చిత్రాన్ని తారకరామా వారు విడుదల చేశారు.

— వీ. బ్రి

ఏక్ నారీ ఏక్ బ్రహ్మచారి

ఆడవాళ్లు అబద్ధమాడితే అడ్డగోడ కట్టినట్టుగా అంటుంది. ఆ సత్యాన్ని సత్యంగా చిత్రీకరించగల నేర్పు, పోర్పు వారిలో ఉన్నది. జమీందారు సూరజ్‌భాన్ ఇంటికి ఒకనాడు వో యువతి, వో చంటాడితోనూ వస్తుంది.

"నాపేరు నీనా నేను మీ రెండో పుత్రుడయిన మోహన్‌కుమార్ భార్యని, ఈ చంటాడు మీ మనుమడు" అంటుంది. అంతకుముందే కళాశాల పతి గృహంలో మోహన్ నీనాల గాఢ పరిష్వంగం పోటోను చూసి ఉన్న సూరజ్‌భాన్ నీనా మాటలను నమ్మేస్తాడు. వెంటనే సుపుత్రునికి కబురు పంపుతాడు. మోహన్ ఇంటికి వచ్చి చూసే సరికి నీనా కనపడుతుంది. దంగయిపోతాడు. "ఈనెడ నా క్లాసుమేటు, అంతేకాని నా భార్యకాదు. అబద్ధ బ్రహ్మచారిగా ఉండిపోతానని రామకృష్ణగారమపాంప పోటోముందు శపథం చేసి, రోజు బస్కీలు తీసే నాకు పెళ్లేమిటి ? భార్యనుటి ? పిల్లలేమిటి ? అని ప్రశ్నిస్తాడు. నీనా మోహన్ తనకు వ్రాసిన ప్రేమ లేఖను మోహన్ తన నెడలో మంగళసూత్రంగా కట్టిన లాకెట్ గొలుసును చూపిస్తుంది. మోహన్ అవాక్కయిపోతాడు. అతడి మాటను తల్లిదండ్రులు నమ్మరు.

భోజ్‌పురి నవశక్తి కంబైన్స్ పద్రాసువారి హిందీ కలర్ చిత్రం ఏక్ నారీ ఏక్ బ్రహ్మచారీ లో తరువాత కూడా కథ కొంత దర్శనం.

హాస్య పాత్రలు అనవసరం శకుంతలే కథను చిన్న చిన్న మలుపులు త్రిప్పుతూ జనానికి పుషారిచ్చే సన్నివేశాలను సృష్టించడానికి ఈ కథలో మంచి అవకాశాలున్నాయి. పేరాలక బ్రహ్మచారిగా ఉండిపోదామనుకున్న మోహన్‌ను ఏడిపించడానికి నిశ్చయించుకున్న నీనా పాత్ర ఈ చిత్రానికి జీవనాడి. ఆ పాత్ర ద్వారా దర్శకుడు చాలా గమ్మత్తు చేయొచ్చు. అయితే కె. పి. ఆత్మ (తెలుగు వాళ్లకి ప్రత్యగాత్మ) అతిగా పోకుండా మితంగానే ఈ పాత్రను ఉపయోగించాడు. కాగా ఒక హాస్య నటుడ్ని కూడా పెట్టి అసలు కథను మధ్యలో మధ్యలో కాస్సేపు ఆపి జనాన్ని నవ్వించేశారు.

మోహన్‌గా జితేంద్ర, నీనాగా ముంతాజ్, సమర్థవంతంగా నటించారు. మోహన్ తండ్రిగా ప్రేమనాథ్ నటుడు సోఫ్రూట్ మోడి గంభీరంగా ఉన్నాడు. జగదీప్ హాస్యం జనానికి మంచి కాలక్షేపం. అరుణాధారాని, శత్రుఘ్న సిన్హా, ముక్రీ, దుర్గాఖోటే, ప్రభృతులు కూడా ఉన్నారు. శత్రుఘ్నసిన్హా టాలెంటును ఇంకా బాగా ఉపయోగించుకుని ఉండవలసింది.

ఆంధ్రలో నెక్టైటేవారి ద్వారా విడుదల అయిన ఈ చిత్రానికి బలమైన సాంకేతిక వర్గం ఉన్నది. శంకర్ జైకిషన్‌ల సంగీతాన్ని, సిన్మాటో పోటోగ్రఫీని, పండిత ముఖరామ్‌శర్మ మాటలను సమకూర్చారు. నిర్మాత పి. గంగాధరరావు.

— వి. ఆర్.

నటి పద్మలతకు సన్మానం

అలహాబాద్‌లో అలహాబాద్ నాటకమండలి తరపున మార్చి 19 న జరిపిన అఖిలభారత నాటక పోటీలో తెనుగు నటి కుమారి పద్మలతకు అఖిలభారత స్థాయి ఉత్తమ నటి అవార్డు లభించింది. కళ్లు అనే నాటికలో యీమెకు కబోది పాత్రలో నటించినందుకు యీ అవార్డు చూరగొన్నది.

ఇటీవల విజయవాడ దుర్గాభవన్‌లో యీమెకు అభిమానులు శ్రేయోభిలాషులు కొందరు కలసి సన్మాన కమిటీగా ఏర్పడి నటరాజ విగ్రహం యిచ్చి సత్కరించారు సంస్కారసభకు శ్రీ నేరెళ్ల లక్ష్మణరావు అధ్యక్షులు శ్రీ ఉప్పులూరి మధుసూధనరావు స్వాగతం పలికారు. కవులకు మారిడేడియా ఆర్టిస్టు పి. వెంకటేశ్వరరావు (సినిమా ఆర్టిస్టు)లు ప్రసంగించారు. ఎస్. జనార్దన ఆపు వందనసమర్పణచేశారు. పద్మలతయింకా అనేక నాటకాలలో నటించింది.

పద్మాంజలి నట సమాఖ్య వార్షికోత్సవం

పద్మాంజలి నటసమాఖ్య యొక్క 16 వ వార్షికోత్సవం 17 వ తేదీనాడు విజయవాడ రైల్వే యిన్‌స్టిట్యూట్ హాలులో శ్రీ సుంకర కనకారావు. అధ్యక్షతన జరిగింది. ఈ వార్షికోత్సవ సభలో సినీ దర్శకుడు శ్రీ సి. యస్ రావు శ్రీ మోదుకూరి జాన్సన్ శ్రీ శంకరమంచి సత్యం శ్రీ శ్రీ కుమార్, శ్రీ కొడాలి అదిశేషయ్య, శ్రీ బి. మార్కండేయరావు శ్రీ భీసెట్టి లక్ష్మణరావులు ప్రసంగించారు.

శ్రీలర్. ముసుసస్వామిని నటసమాఖ్యవారు సన్మానించారు. శ్రీ ఆర్. సరదరాజులు కార్యదర్శి నివేదిక చదివారు. అటుతర్వాత సభ్యులు శ్రీ కె. అప్పలస్వామి రచించిన మాట్టుమూర్తి అనే నాటకాన్ని ప్రదర్శించారు. దర్శకుడు శ్రీ కె. నుహబాబాబ్ నటులు కె. గంగాధరరావు ఎస్. జి. మూర్తి ఎస్. నాసర్, జి. ఆర్. డి. రాములు, డా. ఎం. నరసింహం, సుబ్బరాజ కుమారి ఉమా, కుమారి వై. పద్మలతలు నాటకాన్ని రక్తి కట్టించారు. శ్రీ బి. హెచ్. రామచంద్రరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

తాష్కెంట్ కు వెళ్తున్న తెలుగు వాళ్ళు

తష్కంట్‌లో ఈ నెల 24 నుండి ఫిలిం ఫెస్టివల్ ప్రారంభమవుతుంది. ఈ ఉత్సవాలకు మనదేశం నుండి ఎన్నో చిత్రాలు వెళ్తున్నాయి. వీటిలో ఒకటి మాయాంటి వెలుగు చిత్రం. ఇప్పటికి తెలుగు పరిశ్రమలో జయంతికి సర్వోన్నత గుర్తింపు వచ్చింది.

జయపాత్రను మెచ్చుకోటమూ ప్రతిరోజు అరుణై పుత్రరాల చొప్పున తమకు నచ్చినట్టు పాత్రికేయులలో ఆమె ఇచ్చిన డిన్నర్ సందర్భంగా వెల్లడించింది. నాకు ఆంధ్రలో ఇంత ఆదరణ, అభిమానం వుందని ఇప్పుడే తెలుసుకున్నాను. నాకొచ్చిన పుత్రరాలు చదువుతున్నప్పుడు నాకళ్లంట అనందాశ్రువులు వస్తున్నాయి. ప్రజాభిమానం నాలో స్థైర్యాన్ని, నమ్మకాన్ని లేవదీసింది. నమ్మకాన్ని లేవదీసింది. నమ్మకాన్ని లేవదీసింది.

విజయరథం

నెల్లూరునుండి త్వరలో వెలువడనున్న క్రొత్త తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు, న్యూస్ ఎడిటర్లు, ప్రూఫ్ రీడర్లు, విలేఖరులు కావలెను. దరఖాస్తులు 1972 జూన్ 4 వ తేదీలోగా ఈ క్రింద చిరునామాకు చేరవలయును.

మేనేజర్
విజయరథం, పాతబస్టాండు, నెల్లూరు-1.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

APSRTC

టెండరు నోటీసు నెం. 1/72-73

ఈ క్రింద తెలియ పర్చిన పనులకు పి. డబ్లు. డి (ఆర్. అండ్ బి), రైల్వేస్ మరియు మునిసిపాలిటీలయందు రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన కవర్లలో టెండర్లను విగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి, విజయవాడ—2 వారు 16—6—1972 సా: 3 గంటల వరకు స్వీకరించి అదేరోజు సా: 3—30 గంటలకు తెరచెదరు.

ప.నెం.	పని వివరములు	కాంట్రాక్టు విధానం	ధరావతు	టెండరు షెడ్యూలుఖరీదు	టెండరుఫారంసరఫరా ప్రారంభ తేదీలు.
			రు.	రు.	
1.	చిత్తూరువద్ద డిపోకు ప్రవేశ గోడ నిర్మించుట.	కే 2	1140	6—00	5—6—1972
2.	కడపవద్ద డిపోకు ప్రవేశ గోడ నిర్మించుట.	కే 2	1050	6— 00	5—6—1972
3.	అనంతపూరు వద్ద డిపోకు ప్రవేశ గోడ నిర్మించుట.	కే 2	1130	6—00	5—6—1972

రిజిస్టరు కానటువంటి కంట్రాక్టర్లు కూడ టెండరు ఫారములు కొనగోలు చేయుటకు తగినంత ముందుగా సాల్వెన్సీ, అనుభవము, ఇన్‌కంటాక్సు, క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు పర్చి రిజిస్టరు చేయించుకుని టెండర్లు పెట్టవచ్చును. ధరావతు డబ్బును నగదుగా ఈ ఆఫీసులో 16—6—1972 మ: 12—30 గం. వరకు ఆన్ని పని రోజులలోనూ చెల్లించ వచ్చును. చెక్కులు ఆమోదించరు. ధరావతు చెల్లించబడని టెండర్లు రాకరించబడును.

విగ్జిక్యూటివ్ ఇంజినీర్
విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

అనంతపురం పౌరెస్టు డివిజను—

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా 1972—73 సం. నకు గాను అనంతపురము డివిజనులోని రిజర్వు అడవులు, మరియు ఆన్ రిజర్వు అడవులలోని చిల్లర ఫలసాయమును, అనంతపురం లోని అసిస్టెంటు రేడియో ఇంజినీరువారి ఆఫీసు ఆవరణమునందు 12—6—1972 తేదీన ఉదయము 11 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే బహిరంగముగా వేలము చేయబడును. ఇతర వివరములు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

బి. మహమ్మద్ అన్వర్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
అనంతపురం.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు
(నం. 3/72/ML/WAT/Engg.)

వాల్తేరు రైల్వేస్టేషన్ నందు గల వెజిటేరియన్ రిఫ్రెష్‌మెంటు రూము, వంటగది, భోజనపు హాలు, వంటచెరుకు గది పరియు స్టోర్సు పాడిగింపు పనులు చేయుటకు సీల్డు టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి. ఎర్నెస్టు సొమ్ము రు. 1375.

టెండర్లు యీ క్రింద తెలుపబడిన ఆఫీసు నందు తేది 12—6—1972 మ. 3 గంటల వరకు అందుకొనబడి, అదే దినము సా. 3.30 గంటలకు తెరువబడును.

వివరములలో గల టెండరు ఫారములు (మార్కుకొనుటకు వీలులేనివి) పొందగోరు వారు వానిని యీ క్రింది పంతకముదారు వారి ఆఫీసు నుండి ఇందుకై యీ రైల్వేకు చెందిన డివిజనల్ పే మాస్టర్, వాల్తేరు లేక వాల్తేరు డివిజన్ మీద యే స్టేషన్ మాస్టరు వద్దగాని రు. 5/— (తిరుగుబడు రాదు) చెల్లించి పొందిన రశీదు దాఖలు పర్చి, పొందవచ్చును.

టెండర్లు తెరువబడువాడు టెండరు ఫారములు జారీ చేయబడవు.

డివిజనల్ మూవరింటెండెంటు,
(ఇంజినీరింగ్)/వాల్తేరు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు: రైతు లాబీ విజయం

ఉపనాయకుడు, ముగ్గురు కార్యదర్శులు

ఏకగ్రీవ ఎన్నిక: కోశాధికారి పదవికి పోటీ

న్యూఢిల్లీ, మే 25 : కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక పదవులలో కోశాధికారి పదవికి మినహా మిగిలినవాటికి నిన్న ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. పార్టీ కార్యవర్గానికి రాజ్యసభనుంచి ఎన్నుకోవలసివున్న 8 మంది సభ్యులుకూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కోశాధికారి పదవికి శ్రీ శంభూషన్, శ్రీ గార్గి శంకర్ మిశ్రాల మధ్య పోటీవున్నది. లోక్‌సభనుంచి కార్యవర్గానికి 16 మందిని ఎన్నుకోవలసి వుంది. అయితే ఈ 16 స్థానాలకు 44 మంది పోటీ చేస్తున్నారు.

పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడుగా మాజీ సహాయమంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి, కార్యదర్శులుగా శ్రీ ఎస్. ఎల్. లస్కర్, శ్రీ నవల్‌కిశోర్ శర్మ (లోక్‌సభ నుంచి), శ్రీ వి. ఎన్. కాడ్గిల్ (రాజ్యసభ నుంచి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సీనియర్ పార్టీ నాయకులు శ్రీయుతులు ఉమాశంకర్ దీక్షిత్, యశ్‌పాల్ కపూర్‌లతో మంతనాలు జరిపిన దరిమిలా పై పదవులకు పోటీ చేస్తున్న మిగతావారంతా ఉపసంహరించుకొన్నారు.

పదవీ విరమణ చేస్తున్నటువంటి కార్యనిర్వాహకులు ఎవరూ తిరిగి పోటీ చేయలేదు. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ చరిత్రలో ఇలాజరగడం బహుశా ఇదే మొదటిసారి. తామమలో పర్యాయం కార్యనిర్వాహకులుగా ఉండడం నాయకత్వానికి ఇష్టంలేదని తెలిసినందువల్ల పాత వారెవరూ తిరిగి పోటీ చేయలేదు. వీరిలో కొంతమందికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం లభించవచ్చునని కొంటున్నారు.

తీవ్రమయిన అభిప్రాయాలు కలిగివున్న వారెవరికి పార్టీ కార్యనిర్వాహక పదవులేవీ లభించక పోవడంతో పార్టీలోని రైతుల లాబీకి విజయం లభించినట్లు కన్పిస్తున్నది.

ఈ తీవ్రాభిప్రాయాలు కల్గినవారు పార్టీ వేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారని, తమతో ముఖ్యంగా భూ గరిష్ఠ పరిమితి సమస్యపై ఏకీభవించని వారికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని ఈ లాబీ ఆరోపించింది. పార్టీ ఉపనాయకుడుగా రాజ్యసభనుంచి శ్రీ జైశుక్‌లాల్‌హాథీ ఇదివరకే ఎన్నికయ్యారు.

రాజ్యసభనుంచి కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు. ఎస్. ఎస్. సిసోదియా, దిల్‌కిశోర్ ప్రసాద్‌సింగ్, పి. కె. ముర్జీ, బి. టి. కెంప్రాజా, మహ్మద్ ఉస్మాన్ ఆరే, బిపిన్‌పాల్‌దాస్, వి. టి. రాజు, యశ్‌పాల్ కపూర్.

LITEX
REGD. T.M.
లైటెక్స్ పదార్థం
ప్రకాశముగా మండి
అధిక కాలము మనును
ఆర్. కాంతిలాల్ ఎలెక్ట్రిక్ కం.
35, ఇందిరా నిధి, కలకత్తా-1.

రాజంపేట పంచాయతీ సమితి

టెండరు నోటీసు

Ref A 5-123/72

రాజంపేట పంచాయతీ సమితి ఆధ్వర్యమున నడుపబడుచున్న గవర్నమెంటు బాలుర నివాస గృహమునకు ప్రతినెలా ఈ క్రింద తెలుపబడిన వస్తువులు సరఫరా చేయుటకు టెండర్లు కోరడమైనది.

1.	అక్కుల్లు బియ్యము	2023—560 గ్రాములు
2.	కందిపప్పు	203—280 గ్రాములు
3.	ఎండు మిర్చి	80—850 గ్రాములు
4.	చింతపండు	80—850 గ్రాములు
5.	వేరుశనగనూనె	80—850 గ్రాములు
6.	వంటచెరుకు కట్టెలు)	120 గుండ్లు
7.	మసాలా దినుసులు	రు. 70—00
8.	కూరగాయలు	135 నుండి 140 కే.జీలు
9.	వేరుశనగపప్పు	90 కే.జీలు.
10.	పీవుర్లు (పారకలు)	5
11.	చేంతాడు (పొంగు తువారది)	6 బార్ల పొడుగుది 2
12.	అల్యూమినియము బక్కెట్లు	1 (3 నెలలకు)
13.	చేటలు	2 (6 నెలలకు)
14.	పాలు	270 మిల్లీలీటర్లు

పై నుదహరించిన సరుకులు సదరు హాస్టలునకు ప్రతినెలా సప్లయ్ చేయవలసి యుండును. హాస్టలు జూన్ 15వ తేదీ నుండి ఏప్రిల్ అంతము వరకు నిర్వహింపబడును. మరియు అక్టోబరు మాసములో 10 దినములు జనవరి మాసములో 10 దినములు మూసి వేయబడును. ఆ కాలములో సరకులు సరఫరా అవసరములేదు కాని, పాలు, కూరగాయలు ప్రతిరోజు వాటి రెడురూగా తెలుపబడిన మొత్తముల మేరకు మించకుండా నెలకు సప్లయ్ చేయవలెను. పారకులు నెలకు 5 చొప్పున, బక్కెట్లు 3 నెలలకు ఒక్కటి చొప్పున, చాటలు 6 నెలలకు రెండు చొప్పున సప్లయి చేయవలసి యుండును. సప్లయి చేయబడు పదార్థములు తాజాగాను, కల్తీ లేకుండగను యుండవలెను. టెండరులో పాల్గొను వారు రు. 500/— లు రాజంపేట పంచాయితీ సమితి సాధారణ నిధికి జమకట్టి సదరు రశీదుతో సహా టెండరు దాఖలు చేయవలెను.

టెండర్లు పెట్టదలచిన వారు సమితి కార్యాలయము నుండి రు. 20/— లు రుసుము చెల్లించి టెండరు అర్జీ ఫారము, కార్యాలయము పనిచేయు వేళలందు సదరు టెండరు సీల్డు కవరులో, కవరుపై హాస్టలుకు సంబంధించిన టెండరు అని ఉదహరించి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, సమితి, రాజంపేట చిరునామాతో బి. డి. వోకు తేది 6—6—72 నాడు 12 గంటలకు అందచేయవలసి యుండును.

పంచాయితీ సమితి కార్యాలయం, రాజంపేట. 6—5—72. } (సం) V. ఆనందకుమార్ రెడ్డి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు,

వివిధ వార్తలు

వివానంలో పురుడు: ఫ్లయిట్ లెఫ్టినెంట్ సహాయం

న్యూఢిల్లీ, మే 25 : యుద్ధ కాలంలో అయినా సరే మామూలు సమయాలలోఅయినా సరే భారత విమానదళ స్క్వాడ్రన్లు ఆపదలో ఆసరాగా నిలబడ గలరనే విషయం ఇదివరకు ఎన్నిసార్లో ఋజువు అయింది, యిటీవలి సంఘటన వలన మరింతగా స్పష్టమైంది.

చికిత్స కోసరం భారత వైమానిక దళ విమానంలో కొనిపోబడుతున్న ఒక గర్భిణికి స్క్వాడ్రన్ లెఫ్టినెంట్ ఎ. బి. సింగ్ పురుడుపోసిన ఉదంతం ఒకటి యిచ్చటకు తెలియ వచ్చింది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని విజయనగర్‌లో సి. పి. డబ్ల్యు. డి.లో చౌకీదారుగా పనిచేస్తున్న జంగ్‌బహదూర్ ప్రభార్య శ్రీమతి తిగ్మయా దేవిని వైద్య సహాయం నిమిత్తం మోహర్ బాలికి విమానంలో తీసుకు వెడుతుండగా యీ సంఘటన జరిగింది.

ఆవిడకు పురుటి నొప్పులు రాగా స్క్వాడ్రన్ లెఫ్టినెంట్ సింగ్ 'మంత్రసాని'తనం వహించారు. విమానాన్ని నడుపుతున్న స్క్వాడ్రన్ లెఫ్టినెంట్ నవల్‌సింగ్ విమానాన్ని ఎంతో జాగ్రత్తగా సున్నితంగా కిందికి దింపారు.

ఆమెకు పుట్టిన కుర్రవాడు పెరిగి పెద్దవాడై వాక అతడి విద్యకు అయ్యే ఖర్చు అంతా భరించటానికి భారత వైమానిక సంస్థ నిర్ణయించింది.

మద్యనిషేధంపై రాష్ట్రాలకు సహాయం

కేంద్రానికి కృపలానీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 25 : మద్య నిషేధం రద్దు మూలంగా ఆదాయంలో వచ్చే నష్టాన్ని 50 శాతం మేరకు భర్తీ చేయడం ద్వారా మద్య నిషేధ కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయాన్ని కొనసాగించవలసిందిగా శ్రీ జె. బి. కృపలానీ నిన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాజస్థాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహయానుబాలంగా వ్యవహరించి ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ గోకుల్‌భాయ్‌భట్ ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

రాజస్థాన్‌లో గత ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశ పెట్టగలమని, ఇదివరకటి రాష్ట్ర ప్రభుత్వంతనకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు జరపాలని కోరుతూ శ్రీ భట్ జైపూర్‌లో గత ఏనుమరి లోలలుగా నిరవధిక నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

Printed and Published for Nageswara Rao Estates Pvt. Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vza. 75667 & 75226

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

హెడ్ ఆఫీసు: 10 బ్రాబోర్నోరోడ్, కలకత్తా—1.

స్టేట్‌మెంటు పొజిషన్

డిసెంబరు 31 1970	లయబిలిటీస్	డిసెంబరు 31 1971
రు.		రు.
2,80,00,000	కాపిటల్: పెయిడ్ అప్	2,80,00,000
4,79,10,000	రిజర్వు ఫండు	5,22,35,000
2,95,80,58,892	డిపాజిట్లు	3,37,43,98,457
21,11,47,116	డ్యూటు బ్యాంక్ అండ్ కరస్పాండెంట్సు	9,28,53,473
7,60,12,420	బిల్స్ పేయబిల్	5,28,79,850
34,18,73,143	బిల్స్ ఫర్ కలెక్షన్	34,30,22,487
10,69,28,107	బ్రాంచ్ అడ్జస్ట్‌మెంట్స్ వగైరా	10,69,53,545
30,17,45,910	కన్టింజెంట్ ఆక్సెప్టెన్సస్	24,51,23,663

లాభ నష్టముల అకౌంటు

1,42,02,974	సంవత్సరానకు ఆదాయం	1,80,44,792
94,92,054	లెస్: ట్రాన్స్‌ఫర్ టు రిజర్వు ఫండు అండ్ సిబ్బంది బోనసు	1,27,85,000
47,10,920	కేంద్రప్రభుత్వమునకు ట్రాన్స్‌ఫర్ చేయవలసిన బ్యాలన్సు	52,59,792
4,07,63,86,508		4,30,07,26,267

అస్సెట్సు

31,10,66,626	కాష్ ఆన్ హాండ్ అండ్ విత్ బ్యాంక్స్	32,12,25,968
4,85,00,307	మనీ అట్ కాల్ & షార్ట్ నోటీసు	4,00,000
	యిన్‌వెస్ట్‌మెంట్సు ఇన్ గవర్నమెంటు	
	ఇతర సెక్యూరిటీలు షేర్లు	
99,05,53,193	డిబెంచర్లు వగైరా	1,00,05,068
2,28,86,42,352	లోన్సు, అడ్వాన్సులు, బిల్స్ పర్చేస్డ్ & డిస్కౌంటెడ్	2,17,12,[illegible]526
34,30,22,487	బిల్స్ ఫర్ కలెక్షన్	34,18,73,143
24,51,23,663	కాంటిన్‌జెంట్ అకౌంట్ అన్ ఆక్సెప్టెన్సస్	30,17,45,910
2,61,54,342	ప్రిమిసెస్	2,41,24,238
2,92,76,679	ఫర్నిచర్ అండ్ ఫిక్చర్స్	2,69,66,312
1,83,86,618	ఇతర అస్సెట్స్ వగైరా	2,61,61,343
4,30,07,26,267		4,07,63,86,508

సరికొత్త, ఉత్తేజము గల, అద్భుతమైన పజాదరణ గల పోటీ ప్రకటన

(101 బహుమతులు) ఎంట్రీ ఫీజు ఉచితము

ఇప్పుడే ప్రవేశించండి. మీ తెలివితేటలను సాధారణముగా ప్రదర్శించి, బహుమతిని తప్పకుండా గెలుచుకోండి. బహుమతులన్నియు ఎప్పటికప్పుడు పంపబడును.

మొదటి బహుమతి: ఒక టెలిజిన్ టెలికేక టేప్ రికార్డర్.

రెండవ బహుమతి: (20) 'యాషికా ఫిఫ్టీ ఆల్ వరల్డ్' 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ ధర రు. 450.

మూడవ బహుమతి: (30) 'యాషికా' 'సూపర్ డీలక్స్' 3 బ్యాండ్ పోర్టబుల్, ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్, ధర రు: 275.

నాల్గవ బహుమతి: (50) 'యాషికా' 'స్పెషల్ డీలక్స్' పోర్టబుల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్. ధర: రు. 270.

5 నుండి 20 అంకెల మధ్యగల యే అంకెలైనా పైన తెలుపబడిన బాళీలో గుర్తించి వాని మొత్తం 50 అడ్డముగా, నిలువుగా, అయ మూలగా వచ్చునట్లు భర్తీ చేయవలెను.

ప్రవేశ రుసుము: ఎంట్రీఫీజు లేదు. ఈపోటీ ప్రజాదరణకొరకు నడుపబడుచున్నది. ఎంట్రీ ఫారములు అందుకొనుటకు ఆఖరు తేదీ 15—6—72, ఫలితములు తేది 20.6.72.

46 మొత్తము గల యీ క్రింద గడియలను ఉదాహరణకు యివ్వడమైనది.

4	19	16	7
14	9	10	13
11	12	15	8
17	6	5	18

నిబంధనలు: (1) ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి. (2) పదములు, దిద్దుళ్లు వగైరాలు గల ఎంట్రీలు విరాకరించబడును. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. తప్పుబడ్డముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో యిది యొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీల యొక్క సక్రమము మాయొక్క ఆఫీషియల్ సీల్డు సాల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. (5) మొదటిబహుమతి (1) మా ఆఫీషియల్ సీల్డు సాల్యూషన్‌తో సక్రమముగా నున్నట్లు కనుగొనబడిన దానికి యివ్వబడును (6) రెండవ బహుమతి (20) పైన అడ్డముగా నున్న మూడు వరుసలతో సమానమైనవానికి యివ్వబడును. (7) మూడవబహుమతి (30) మా ఆఫీషియల్ సొల్యూషన్ యే వరుసలోగాని యే అంకెగాని సమానముగా నున్న వానికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతిని ప్రమోటరు సంతృప్తిగా నున్నట్లు తలచిన (50) యెంట్రీలకు యివ్వబడును. (9) గెలుపొందినవారు, సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగు, లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) మూడవ మరియు నాలుగవ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. (11) ఖాళీ తములు కొరకు 25 పైసల స్టాంపులు పంపవలెను. (12) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (13) ఒక వ్యక్తి ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను.

ఆలసించవద్దు: వదులుకోవద్దు: ఈ సదవకాశం వినియోగించుకోండి! త్వరపడండి! మీ ఎంట్రీని ఉచితంగా సాదాకాగితంపై వేసి పంపండి!

Director Contest Department.
YASHICA SOUND (India)
188-A, Hari Nagar, Ashram, NEW DELHI-14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ నీటి పారుదల విభాగము

స్వల్ప వ్యవధి టెండరు నోటీసు నెం. 1286M తేది 9—5—72

ఈ దిగువ నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు గవర్నమెంటు ఆర్డరు నెం. ఎం. ఎస్. 1077—తేది. 10—7—67 ప్రకారం రిజిస్టరు కాబడిన సంస్థలు మరియు క్లాసు III కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి.

సీలువేసిన టెండర్లు మూవరింటెండింగ్ యింజనీరు పి.డబ్ల్యు. డి., వాల్తేరు సర్కిలు విశాఖపట్టణం—2 వారి కార్యాలయమునకు తే. 14—6—72ది సాయంకాలం గం. 4—00ల లోపుగా అందునట్లుగా పంపించవలెను. టెండర్లు అదేరోజున సాయంకాలము గం. 4—30లకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు, సమక్షమున తెరువబడును.

టెండరు పత్రముల ఖరీదు ప్రభుత్వ ఖజానాలో పి.డబ్ల్యు.డి III ఆడర్ రెమిటెన్సెస్ హెడ్డులో తాండవా రిజర్వాయరు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. తాండవా రిజర్వాయరు డామ్‌సైటు (పి.ఒ.) నర్సీపట్నం తాలూకా విశాఖపట్నంజిల్లా వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించి, చలానాను పొందవలయును. చలానాను టెండరు పత్రముల కొరకైన దరఖాస్తులకు తప్పనిసరిగా జతపరచవలెను. చలానాలేని దరఖాస్తులు గుర్తింపబడవు. టెండరు పత్రముల కొరకు ఖరీదు మనియార్డరు, డిమాండ్ డ్రాఫ్టులు రూపములో అంగీకరింపబడవు.

టెండరు పత్రముల ఖరీదు ఒకసారి చెల్లించినచో ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు. టెండరుదార్లు వాటిని స్వయంగా మా కార్యాలయమునుండి అందుకొనుటకు తగు ఏర్పాట్లు చేసుకొనవలయును.

ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపములోగాని, ట్రెజరీ చలానా రూపములోగాని ఉండవలెను. ధరావత్తు సొమ్ము చలానాను "రివెన్యూ డిపాజిట్" హెడ్‌లో తాండవా రిజర్వాయరు డివిజను పి.డబ్ల్యు.డి., ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తాండవా డామ్‌సైటు (పి. ఒ.) నర్సీపట్నం తాలూకా విశాఖపట్నంజిల్లా వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించవలెను.

ఇన్‌కంటాక్స్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ ధరావత్తు సొమ్మునకు చలానా లేక డిమాండ్ డ్రాఫ్ట్ జతపరచి టెండర్లు తిరస్కరించబడవచ్చును.

ఏ ఒక్క టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము తెలియపరచకుండానే తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరు పి.డబ్ల్యు.డి. వాల్తేరు సర్కిల్, విశాఖపట్టణం—2 వారికి సర్వహక్కులు గలవు.

నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము	కాంట్రాక్టు పాలము	పనులు పూర్తి చేయుటకు గడువు	టెండరు ఫారం ఖరీదు సొమ్ము	టెండరు ఫారములు ఇచ్చుట ఆరంభపు తేదీ	టెండరు ఫారములు అందుకొనుట చివరి తేదీ
		రు.			రు. పై.		
1.	విశాఖపట్నంజిల్లా నర్సీపట్నం తాలూకా తాండవా రిజర్వాయరు స్కీము ఎడమకాలువ కి. మీ. 12.62 నుండి కి.మీ 13.77 (పై. 7.6.500 నుండి 8.4.330) వరకు త్రవ్వుట.	2180	లం. సం. 12 నెలలు		15.45	5.6.72	7.6.72 నుండి 9.6.72 వరకు
2.	విశాఖపట్నంజిల్లా నర్సీపట్నం తాలూకా తాండవా రిజర్వాయరు స్కీము ఎడమకాలువ కి. మీ. 13.77 నుండి 15.01 (పై. 8.4.330 నుండి 9.2.440) వరకు త్రవ్వుట.	2600	లం. సం. 12 నెలలు		15.45	5.6.72	7.6.72 నుండి 9.6.72 వరకు
3.	విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం తాలూకా తాండవా రిజర్వాయరు స్కీము ఎడమ కాలువ కి.మీ. 15.01 నుండి 16.09 (పై. 9.2.440 నుండి పై. 10.0.0) వరకూ త్రవ్వుట.	2100	లం. సం. 12 నెలలు		15.45	5.6.72	7.6.72 నుండి 9.6.72 వరకు
4.	విశాఖపట్నంజిల్లా నర్సీపట్నం తాలూకా తాండవా రిజర్వాయరు స్కీము ఎడమకాలువ కి. మీ. 16.09 నుండి కి. మీ. 17.60 (పై. 10.0.0 నుండి 11.0.0 వరకు) త్రవ్వుట	2050	లం. సం. 12 నెలలు		15.45	5.6.72	7.6.72 నుండి 9.6.72 వరకు

(సం) కె. జగన్నాథరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
వాల్తేరు సర్కిల్, పి.డబ్ల్యు.డి. విశాఖపట్టణం—2.

శ్రీ ఏ. ఎన్. ఎన్. ఎం. గవర్నమెంటు కాలేజి, పాలకొలు, పశ్చిమ గోదావరిజిలా

1972-73 సంవత్సరమునకు ప్రవేశములు

1. ఈ కాలేజి 1972 జూలై 3 వ తేదీనాడు, 1972—73 విద్యా వార్షికము నకై మరల తెరువబడును.

2. ఈ కాలేజి ఆంధ్రా యూనివర్సిటీకి అనుబంధముగా వుంటున్నది. ఇందు యీ క్రింద వివరింపబడిన కోర్సులు బోధింపబడును.

(ఎ) రెండు యేండ్ల ఇంటర్మీడియెట్ కోర్సు

పార్టు I ఇంగ్లీషు.
పార్టు II తెలుగు లేక హిందీ.
పార్టు III (i) మేథమేటిక్స్ మరియు ఫిజికల్ సైన్సెస్.
(ii) బయోలాజికల్ సైన్సెస్ మరియు ఫిజికల్ సైన్సెస్.
(iii) హిస్టరీ, ఎకనామిక్స్, మరియు సివిక్స్
(iv) కామర్స్, ఎకనమిక్స్, మరియు సివిక్స్.

(బి) మూడు యేండ్ల బి. ఏ. డిగ్రీ కోర్సు

బి: మూడు యేండ్ల బి. ఏ. డిగ్రీ కోర్సు :

పార్టు I		(i) ఇంగ్లీషు. (ii) తెలుగు లేక హిందీ.
మెయిన్		ఆప్షనలిటీస్
హిస్టరీ		ఎకనమిక్స్ & పాలిటిక్స్.
పాలిటిక్స్		హిస్టరీ & ఎకనమిక్స్.
ఎకనమిక్స్		హిస్టరీ & పాలిటిక్స్.
ఇంగ్లీషు		హిస్టరీ & పాలిటిక్స్.
తెలుగు		ఎకనమిక్స్ & హిస్టరీ
హిందీ		హిస్టరీ & పాలిటిక్స్.

(సి) మూడు యేండ్ల బి. ఎస్‌సి. డిగ్రీ కోర్సు

పార్టు I		(i) ఇంగ్లీషు. (ii) తెలుగు లేక హిందీ.
పార్టు II		2 ఆప్షనలిటీ సబ్జెక్టులు
పార్టు III		మెయిన్ సబ్జెక్టు.
మెయిన్		ఆప్షనలిటీలు
మేథమేటిక్స్		ఫిజిక్స్ & కెమిస్ట్రీ.
ఫిజిక్స్		మేథమేటిక్స్ & కెమిస్ట్రీ.
కెమిస్ట్రీ		మేథమేటిక్స్ & ఫిజిక్స్.
కెమిస్ట్రీ		జాంతువి & జాలజీ.
జాంతువి		జాలజీ & కెమిస్ట్రీ
జాలజీ		జాంతువి & కెమిస్ట్రీ.

(డి) మూడు యేండ్ల బి.కామ్ డిగ్రీ కోర్సు

పార్టు I		(i) ఇంగ్లీషు. (ii) హిందీ లేక తెలుగు.
పార్టు II		కామర్సు సబ్జెక్టు.

(ఆంధ్రా యూనివర్సిటీ వారిచే అప్రియేషన్ మంజూరీయబడ లోబడి)

కాలేజి ఆఫీసులో రొక్కముగా 50 పైసలు చెల్లించిన యెడల, ఒక్కొక్క అభ్యర్థికి వాని పేరు ఫారముపైన వ్రాసి కాలేజి వారిచే అమ్మ చేయబడిన దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ సప్లయి చేయబడును.

పోస్టు ద్వారా దరఖాస్తు ఫారములను మరియు ప్రాస్పెక్టస్ పొందగోరు అభ్యర్థులు 50 పైసలకు ఎం. ఒ. పంపుతూ, తాము యే కోర్సునందు ప్రవేశము పొందగోరుచున్నారో తెలియజేస్తూ, స్వంత అడ్రసు, తగిన స్టాంపులుగల కవరు పంపి, పొందవచ్చును.

పెనుగొండ, ప. గో. జిల్లా. } బి. హెచ్. శివశంకర రాయలు ఎం. ఎ., పి. ఇ. ఎస్., ప్రిన్సిపాల్.

పెట్టుబడిలేని ఆరోగ్యం



ఆరోగ్యాన్ని పెట్టి పెంపకపోయినను ద్రాక్షోవిన్, స్పెషల్ కన్న అత్యుత్తమమైనది లేదు.
ద్రాక్షోవిన్ ఆకలిని పుట్టించును, శీఘ్రశక్తిని పుష్టి చేయును, శక్తి నిస్తుంది, మలబద్ధత పెంపొందించేయును.
ద్రాక్షోవిన్ స్పెషల్ తీసుకోండి త్రాగి ఆరోగ్యంగా ఉండండి.

ధూతపాపేశ్వర్ లిమిటెడ్, బొంబాయి.

Pa... D1-D/Tel05

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ — మురుగునీటి పథకము విభాగము

మూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల, ఒంగోలు జిల్లా.

టెండరు నోటీసు నెం. 5/72-73 555MD/6-5-'72

ఈ దిగువ పనులకు లంప్‌సమ్ ఫారములలో సీల్డు టెండర్లు 1, 2, 3 తరగతుల రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి, పేలోందిన ఫారముల నుండి దిగువ సంతకము దారునే తేది. 6-6-72 సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

పనుల నెంబరు	పని పేరు	టెండరు ఫారం కొరకు చెల్లించవలసిన మొత్తం రు.	టెండరు డిపాజిట్ రు.	టెండరు డాక్యుమెంట్ కొరకు చెల్లించవలసిన మొత్తం రు.	టెండరు డాక్యుమెంట్ కొనుటకు చివరి తేదీ మరియు సమయము
1	గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలోని పెరలి డ్రైనును కి.మీ. 1.6 నుండి 4.2 (మై 1/0 నుండి 2/5) వరకు అభివృద్ధి పరచుట.	9000	9 నెలలు		15-45
2	-డిటో- కి. మీ. 4.2 నుండి 5.6 (మై. 2/5 నుండి 3/4) వరకు అభివృద్ధి పరచుట.	11600	9 నెలలు		15-45
3	-డిటో- కి. మీ. 5.6 నుండి 6.2 (మై 3/4 నుండి 3/7) వరకు అభివృద్ధి పరచుట.	5100	6 నెలలు		15-45
4	-డిటో- కి.మీ. 6.2 నుండి 6.6 (మై 3/7 నుండి 4/1) వరకు అభివృద్ధి పరచుట	3550	6 నెలలు		15-45
5	గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలోని పెరలి డ్రైనును కి.మీ. 6.6 నుండి 7.0 (మై 4/1 నుండి 4/3) వరకు అభివృద్ధి పరచుట.	3600	6 నెలలు		15-45
6	-డిటో- కి.మీ. 7.0 నుండి 7.4 (మై 4/3 నుండి 4/5) వరకు అభివృద్ధి పరచుట.	3450	6 నెలలు		15-45
7	-డిటో- కి. మీ. 7.4 నుండి 7.8 (మై 4/5 నుండి 4/7) వరకు అభివృద్ధి పరచుట.	3350	6 నెలలు		15-45
8	-డిటో- కి.మీ. 7.8 నుండి 8.2 (మై 4/7 నుండి 5/1) వరకు అభివృద్ధి పరచుట.	3200	6 నెలలు		15-45
9.	-డిటో- కి. మీ. 8.2 నుండి 8.6 (మై 5/1 నుండి 5/3) వరకు అభివృద్ధి పరచుట.	3250	6 నెలలు		15-45
10.	-డిటో- కి.మీ. 8.6 నుండి 8.9 (మై 5/3 నుండి 5/4+330') వరకు అభివృద్ధి పరచుట.	2750	6 నెలలు		15-45
11.	-డిటో- కి.మీ. 8.9 నుండి 9.2 (మై 5/4+330' నుండి 5/6) వరకు అభివృద్ధి పరచుట.	2600	6 నెలలు		15-45
12.	-డిటో- కి. మీ. 9.2 నుండి 9.5 (మై 5/6 నుండి 5/7+330') వరకు అభివృద్ధి పరచుట.	2850	6 నెలలు		15-45
13.	-డిటో- కి.మీ. 9.5 నుండి 9.7 (మై 5/7+330' నుండి 6/0+330') వరకు అభివృద్ధి పరచుట	2050	6 నెలలు		15-45
14.	-డిటో- కి.మీ. 9.7 నుండి 10.0 (మై 6/0+330' నుండి 6/2) వరకు అభివృద్ధి పరచుట	2500	6 నెలలు		15-45

1. టెండరు డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయమునకు ది. 3-6-72 వరకు చేరవచ్చును. నిదరు తేది తర్వాత చేరు దరఖాస్తులను పరిశీలింపుట జరుగదు.

2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, చీరాల వారి కార్యాలయమునందు ది 2-6-72 తేది నుండి పనివేయు దినములలో ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు యివ్వబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు దిగువ హెడ్ క్రింద నగదు రూపేణా చెల్లించి, పక్షాన చలానాను టెండరు షెడ్యూలు కొరకు చెల్లించి దరఖాస్తులకు జతపర్చవలెను.

"Public Works III other remittances cost of tender schedules to the credit of Executive Engineer. P.W.D. Drainage division, Chirala."

టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు షెడ్యూలు స్వయముగా గాని, వారి అధికారులు సంతకము చేసిన పేలంట్ల ద్వారా గాని సంతకము చేయవచ్చును.

4. ఎట్టి కారణములు తెలియజెయకుండా, ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లనైనను, ఏ దశనందైనను నిరాకరించుటకు చీఫ్ ఇంజనీర్ స్పెషల్ డ్రైనేజి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి సంపూర్ణ అధికారము కలదు.

పి. వి. ఎస్. ప్రకాశరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల.

వేంకటేశ్వరునికి వజ్రఖచిత హస్తం

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, మే 25 : తిరుమలపై వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామికి—మూలవిరాట్‌కు వజ్రఖచిత హస్తం తయారు చేయించాలని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం నిశ్చయించి ఇందుకు రు 160లక్షలు మంజూరు చేసిందని ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ గోకరాజు రంగరాజు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ రంగరాజు మరొక సభ్యుడు గోపాలకృష్ణారెడ్డి, నాదెళ్ల సంపత్తుచెట్టి (మద్రాసు) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ఈ వజ్రఖచిత హస్తం తయారు చేయించడానికి ఒక కమిటీ నియమింపబడిందని, ఈ కమిటీలో శ్రీ గోపాలకృష్ణారెడ్డి మినహా, మిగతా ముగ్గురు వజ్రాల కొనుగోలుకై బొంబాయి వెళ్లామని, అక్కడ సేరం కుదరనందున తిరిగి వచ్చామని రంగరాజు తెలియ జేశారు. తాము తిరిగి వచ్చిన తరువాత ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఒక్కరే బొంబాయి వెళ్లి రు 16 లక్షల విలువగల వజ్రాలు కొనేశారని కూడా శ్రీ రంగరాజు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును కలుసుకోగా బొంబాయిలో కస్టమ్స్ కలెక్టర్ వద్దనుంచి 500 క్యారెట్ల వజ్రాలు కొనడానికి 4-5-72న భారత ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుమతి ఇచ్చిందని, నగల సరఫరా సంఘం రకరకాల సైజులకుచెందిన 2,952 వజ్రములను కొన్నదని వీటి ఖరీదు 790827-50 అయిందని, మిగతా వజ్రాలను కూడా త్వరలోనే కొనడం జరుగుతుందని తెలియ జేశారు.

దేవస్థానం ధర్మకర్తల సంఘాధ్యక్షుని కలుసుకుని ఈ సంగతి ప్రస్తావించగా వజ్రముల కొనుగోలులో తాము పాల్గొనలేదని తమను అసలు పిలువనేలేదని అన్నారు. దేవస్థానంవద్ద ఉన్న వజ్రములు, పాత నగల నుండి తొలగించిన వజ్రాలు—ఏమైనవి ఇవిపూర్వం మహారాజులు సమర్పించినవజ్రాలు ఇవి అనేక లక్షల రూపాయిల విలువైనవి గదా అని ప్రశ్నించగా, దేవస్థానంవద్ద ఉన్నవజ్రాలు చాలవు, వాటిఖరీదులక్ష రూపాయిలుమాత్రమే. పోతే పాతనగల నుండి తొలగించిన వజ్రాల సంగతి నాకు తెలియదు అని శ్రీ రంగరాజు అన్నారు.

నగల పుస్తకాలలో ఏమేమి ఉన్నదీ జాబితా ఉంటుందిగదా అని అడగ్గా, వజ్రాలన్నింటిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మద్రాసు పట్టుకు వెళ్లారన్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను అడగగా అవసరమైన సైజులకు కోయించడానికి మద్రాసు తీసుకు వెళ్లానని ఆయన తెలిపారు. వివరాలేమి తెలుసలేదు.

గిరిజనుల స్థితి విచారణకు పార్లమెంటరీ సంఘం : లోక్‌సభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 25 : కొండప్రాంతాలలో పరిస్థితులను పరిశీలించి అక్కడి జీవన పరిస్థితులను మెరుగుపర్చడానికి గైకొనవలసిన చర్యలను గురించి సూచించటానికి ఒక పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని బీహార్‌కు చెందిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ కార్తిక్ ఒరాన్ నిన్న లోక్‌సభలో విజ్ఞప్తి చేశారు.

షెడ్యూల్ కులాలు షెడ్యూలు తరగతులు, యితర వెనకబడిన వర్గాల శ్రేయస్సును రక్షించే విషయంలో సక్రమంగా విధి నిర్వహణ జరుపని అధికారులపై ప్రభుత్వం కటినంగా చర్యలు తీసుకొనాలని గూడ ఆయన కోరారు.

ఒరిస్సాలోని కొన్ని గనుల ప్రాంతంనుండి ఆదివాసి బాలికలను విక్రయిస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన చర్చ ప్రారంభించారు.

ఇదివరకు అక్కడక్కడ యిటువంటి దురాగతాలు జరుగుతున్నట్లు వార్తలు అందాయి. అయితే యిప్పటి యీ సంఘటన తీవ్ర రూపం దాల్చింది. ఒక వార్త ప్రకారం ఒరిస్సా నుండి 2000 మంది ఆదివాసి బాలికలు వివిధ ప్రాంతాలకు పంపబడినట్లు తెలుస్తున్నది. ఇలా బాలికల విక్రయాన్ని అరికట్టటానికి ప్రభుత్వం ఎటువంటి చర్య గూడ తీసుకోనలేదు. ఈ సంఘటన గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోనకుండా వుంటూ వుండాలి, లేదా అసమర్థతతోనైనా వుండి వుండాలి కానా యీ విషయంలో బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కేంద్రం అంటున్నది. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపైన యింకొకరు బాధ్యతను నెట్టివేసుకుంటూ కాలంగడుపుతున్నారు.

బస్తర్ నియోజకవర్గం సభ్యుడు చెప్పిన దానిప్రకారం బైలదిల్లా ఇనుపగనుల ప్రాంతంలో ఆర్థిక దుస్థితి లీవ్రంగా వుంది. ఈ కారణంగా కొందరు స్వలాభ అనీతిపరులు 400 మంది బాలికలను మోసంచేశారని డా. శ్రీ ఒరాన్ నిరసించారు.

వెనుకబడిన ప్రాంతాలలో న్యాయచట్టం సక్రమంగా అమలు జరపటానికి కేంద్రం కేంద్రంలో విడిగా మంత్రిత్వశాఖ వుండాలని ఆయన సూచించారు.

ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం "మొదటిపాపి" అని శ్రీ దశరథదేవ్ (సి. పి. ఎం.) విమర్శించారు.

1967 లో గుర్మాహె సవార్ బతాం పహాడ్, సయూర్ భంజాలలోని ఇనుపగనులు మూత పడటం వలన 87000 మంది ఆదివాసి స్త్రీ పురుషులు నిరుద్యోగులు కావటంతో కాంట్రాక్టరులు మొదలైన స్వలాభపరులు వీరిని మోసం చేశారని శ్రీ జె. పి. పట్నాయక్ (కాం. ఒరిస్సా) అన్నారు.

—:o:—

రాష్ట్రంలో మరో రెండు రెసిడెన్షియల్ స్కూళ్లు

విద్యాశాఖ సలహాదారు ఎం. వి. రాజగోపాల్ వివరణ

హైదరాబాదు, మే 25 : గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన వారిని ఎంచుకుని, ప్రోత్సహించేందుకు రాయలసీమ, సర్కార్ ప్రాంతాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి మరో రెండు రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని తలపెట్టారు.

రాష్ట్ర ప్రభుత్వ విద్యానిషయక సలహాదారు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ఈ విషయం వెల్లడిస్తూ, తెలంగాణా ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూలు గత విద్యాసంవత్సరం నుంచి పనిచేస్తున్నదన్నారు.

పబ్లిక్ స్కూళ్ల పంథాలో పనిచేసే ఈ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రముఖ విద్యావేత్తలతో కూడిన ఒక పాలకమండలి నిర్వహిస్తుంది. పోస్టుగ్రాడ్యుయేట్ పట్టం కలిగి, శిక్షణ పొందిన అధ్యాపకులను ఈ పాఠశాలలో నియమించి, వారికి విశ్వవిద్యాలయ అధ్యాపకులతో సమంగా జీతాలు ఇస్తారు. ఈ పాఠశాలలు తెలుగు బోధనాభాషగా ఉన్నప్పటికీ, ఇంగ్లీషు బోధనపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపుతారు. ఇంగ్లీషు బోధించేందుకు రాష్ట్రానికి చెందిన ఇంగ్లీషు అధ్యాపకులనే గాని, బ్రిటన్‌కు చెందిన అధ్యాపకులను కూడా నియమిస్తారని ఆయన వివరించారు.

—:o:—

తాంజుంగ్ హార్బర్‌లో పెద్ద అగ్నిప్రమాదం

24 మంది మృతి

జకర్తా, మే 25 : ఇక్కడి తాంజుంగ్ ప్రయోస్ హార్బర్‌లో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 24 మంది సజీవంగా దహనమయారు. మరో 38 మందికి శరీరం తీవ్రంగా కాలింది.

15 చిన్నపడవలు కూడా దగ్ధమయినాయి.

అకౌంటెంట్ జనరల్ వారి కార్యాలయం

ఆంధ్రప్రదేశ్ II, హైదరాబాద్

డివిజనల్ అకౌంటెంట్లుగా తాత్కాలికంగా 29 మందిని నియమించుటకై (9 ఖాళీలు షెడ్యూలు కులములకు, 4 ఖాళీలు షెడ్యూలు తెగలకు అభ్యర్థులకు కేటాయింపబడినవి) 1972 ఆగస్టు నెలలో హైదరాబాద్ నందు ఒక కాంపిటిటివ్ అండ్ క్వాలిఫైయింగ్ పరీక్ష నిర్వహించబడును. ఈ పరీక్షకు (1) 1947 ఆగస్టు 1వ తేదీకి తర్వాతను, 1954 ఆగస్టు 1వ తేదీకి ముందుగను జన్మించియుండి ఒక యూనివర్శిటీ డిగ్రీ కలిగియున్న డైరెక్ట్‌రిక్రూట్స్ (అవుట్ సైడర్స్) (2) డిపార్టుమెంటల్ అభ్యర్థులు :— పబ్లిక్ వర్క్సు, ఎలెక్ట్రిసిటి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, ఇంటెగ్రేటెడ్‌మిల్క్ ప్రాజెక్టు, రాష్ట్ర పోర్టు డిపార్టుమెంటులకు చెందిన అన్ని డివిజన్ ఆఫీసుల అకౌంట్సు గుమాస్తాలు మరియు సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ మరియు సెంట్రల్ పబ్లిక్ వర్క్సు శాఖలకు చెందియుండి వారి వారి కార్యాలయములకు చెందిన అకౌంట్సును పబ్లిక్ వర్క్సు పాటర్న్‌లో నిర్వహిస్తున్న గుమస్తాలు (ఎల్ డి సి క్యు పి, ఎల్. డి. సి. లుగా గుర్తింపబడిన ప్రవేశ నర్లకు తక్కువ హోదాకు చెందనటువంటి) మరియు ఆడిట్ ఆఫీసుల (డిఫెన్స్, రైల్వేస్, పి అండ్ టి, లడిట్ ఆఫీసులు—ఆంధ్రప్రదేశ్ పరిధిలో వున్నటువంటివి) లలో పని చేసే అప్పర్ డివిజన్, లోయర్ డివిజన్ గుమస్తాలు 1937 ఆగస్టు 1వ తేదీకి తర్వాత జన్మించియుండి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గజిట్‌నందు ప్రకటించబడిన నిబంధనలను సంతృప్తి పర్చ గలిగిన వారు ఈ పరీక్షలకు హాజరు కావచ్చును.

షెడ్యూలు కులములు/తెగనుకు చెందిన అభ్యర్థులకు పై తెలిపిన గరిష్ఠ వయో పరిమితి 5 యేండ్లు కలుపుకొనవచ్చును.

ఎన్నికైన అభ్యర్థులు నిర్ణీత శిక్షణను పొంది, డివిజనల్ టెస్ట్ ఎగ్జామినేషన్‌ను డివిజనల్ అకౌంటెంట్సు కేడరులో నియమింపబడుటకు ముందుగా పుత్తీర్ణులు కావలెను. శిక్షణ కాలములో అభ్యర్థులకు నెలకు రు. 180 మరియు సాధారణ అలవెన్సులు చెల్లింపబడును. డివిజనల్ అకౌంటెంట్ల కేడరుకు ఉద్యోగములో నియమింపబడినపుడు వారు జీతం స్కేలు రు. 180-10-290-ఇబి-15-380-15-440ను పొంద గలరు.

దరఖాస్తు ఫారం నమూనా ఈ క్రింద యివ్వబడింది.

దరఖాస్తులు సాధారణ కాగితముపై అభ్యర్థుల స్వంత దస్తూరిలో అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ II (హైదరాబాద్ మాత్రమే) పర్క్సు ఆడిట్ బ్రాంచి బర్కత్‌పురా, హైదరాబాద్—27 (ఆం. ప్ర) అను చిరునామాకు 15 జూన్ 1972 తేదీ లోగా అందునట్లు పంపవలెను. దరఖాస్తులతో పాటు రు. 7-50 (షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులు రు. 1-87 పైసలకు క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును, అకౌంటెంటు జనరల్ (ఆంధ్రప్రదేశ్ II) వారిపేర్న డ్రా చేయబడిన దానిని మరియు గజిట్‌నోటిఫికేషనులో తెలిపిన అటెస్టు చేసిన సర్టిఫికేటు కాపీలు, యోగ్యతా పత్రములు కాపీలు జతపర్చవలెను.

అర్హతలు, జీతం స్కేలు, పరీక్ష సిలబస్, పరీక్ష రుసుం, దాఖలు చేయవలసిన సర్టిఫికేట్లు, యోగ్యతా పత్రములు పరిపూర్ణ వివరములను 11-5-72 తేదీతోగల ఆంధ్రప్రదేశ్ గజిట్ పార్టు VI ను చూడ వచ్చును.

1. అభ్యర్థి పేరు(పూర్తి పేరును, ఇంటిపేరును పెద్ద అక్షరములలో వ్రాయవలెను.) 2. తండ్రిపేరు(పూర్తిగా), 3. జాతీయత, 4. కులము లేక తెగ(అతను షెడ్యూలు కులము లేక తెగకు చెందియున్నట్లయితే) 5. పుట్టిన తేది (సక్రమంగా పరిశీలింపబడిన స్టేటు మెంటు) 6. ఉత్తీర్ణులైన పరీక్షలు ఆయా టీలు సర్టిఫికేట్ కాపీలు (7) డిపార్టుమెంటల్ అభ్యర్థులైనప్పుడు (ఎ) ప్రొబేషన్‌కు రెక్కతు తీసుకున్న రెగులర్ సర్వీసు ఎంట్రీ తేది (బి) అకౌంట్సు అనుభవ వివరములు, డిపార్టుమెంటు పేరు, అకౌంట్సు సీటువెంబరు, ఆ సీటుకు కేటాయించిన అకౌంట్సు పనుల వివరములు, సీనియరు .....నుండి..... వరకు) 8 ప్రస్తుత చిరునామా అన్ని ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు 9. అభ్యర్థి సంతకము.

davp 665(7)72



ఆహ్వానము

తెనాలిలో వైకుంటపుర దేవస్థానమున శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీలక్ష్మీ శ్రీపద్మావతి అమ్మవారల ప్రతిష్ఠా మహోత్సవములు

తేది 2-6-72 శుక్రవారం ఉదయం గం. 11-5 నిముషములకు పంచాహ్నిక దీక్షతో వైఖానస భగవచ్ఛాస్త్ర రీతా శ్రీ లొంపల్లి పట్టర్ శ్రీనివాసాచార్యుల (ఆకులమన్నాడ్) గారి పర్యవేక్షణ క్రింద జరుగును. గానభక్తులెల్లరు విచ్చేసి యీ ప్రతిష్ఠా మహోత్సవములలో పాల్గొనప్రార్థన. ఈ పుత్సవ కార్యక్రమములు డాక్యుమెంటరీ చిత్రం(సినిమా) తీయబడును. ఆర్థికమంత్రి గౌ. శ్రీ అనగాని భగవంతరావు, సుప్రసిద్ధ (సినీ)నటులు పద్మశ్రీ చిత్తూరినాగయ్య, ముదిగొండలింగమూర్తిగార్లు తదితరు పెద్దలు పాల్గొనుచున్నారు

వైకుంటపురం
తెనాలి
20-5-72

ఇట్లు
తుళూరు బాలనరశింహారావుగౌడ
శాశ్వత ధర్మకర్త, మేనేజింగ్ ట్రస్టీ పాలకవర్గం, భక్తబృందం.

ఇప్పుడు... బాంగ్లాదేశ్‌కు!

శంకర్ సిమెంట్

యుద్ధంవల్ల విధ్వంసమైన దేశ పునర్నిర్మాణానికి

ఇండియా సిమెంట్స్ 1968-69 సంవత్సరంలో ప్రశంసనీయంగా ఎగుమతులు జరిపినందుకు జీవన భారత ప్రభుత్వ ప్రశంసాపత్రాన్ని పొందినట్లు ఈ ఎగుమతుల పథం ఇలా సాగుతూనేయుంది...

ఇకమీద, ఒక నూతన దేశ నిర్మాణానికి...యుద్ధంతో విధ్వంసనివరబడిన ఆ వారి ప్రజల పునరావాసానికి, వారి పరిశ్రమల, ఆర్థికవ్యవస్థ పునరుద్ధరణకు తోడ్పడుచున్న శంకర్ సిమెంట్ ఎగుమతులు ఒక విశిష్ట గమ్యాన్ని అలవరచుకున్నాయి. 000 టన్నుల శంకర్ సిమెంట్ ఇప్పటికే ప్రత్యేకమైన పంపబడినది...ఇంకను ఎగుమతి అవుతున్నది

INDIA CEMENTS IC

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్
176/1, మౌంట్ రోడ్డు, మద్రాసు-6
ఫ్యాక్టరీలు :
శంకరనగర్, తిరునెల్వేలి జిల్లా
శంకరి, సేలం జిల్లా

FDS IC1773TE



MAFATLAL GROUP

APPROVED RETAIL SHOP

THE NEW JAMNAGAR MILLS AHMEDABAD · THE NEW SHAHABAD MILLS AHMEDABAD · THE STANDARD MILLS BOMBAY · THE STANDARD MILLS (NEW CHUNI) BOMBAY · THE MAFATLAL FINE MILLS NAVSARI · THE SASSOON MILLS AHMEDABAD · THE SASSOON MILLS (NEW UNION) BOMBAY · THE SURAT COTTON MILLS SURAT · MINER TEXTILES AHMEDABAD

MAFATLAL GROUP

REGD.



కొత్తగూడెం (ఆంధ్రప్రదేశ్)నందు గుర్తింపబడిన రిటైల్ షాపు

'సుజాత'

స్టేషన్‌రోడ్, కొత్తగూడెం (ఆంధ్రప్రదేశ్)

MAFATLAL GROUP

త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి
గూడుపుఠాణి
ORWO కలర్
నిర్మాతలు: పి. బాజీ * జి. సాంబశివరావు
దర్శకత్వం: లత్తీఫ్
సంగీతం - కోదండపాణి
కెమెరా: కె. శివరావు
ఉదయం ఆటతో ప్రారంభం

గుంటూరు
విజయవాడ
విజయ వంతంగా
100
రోజులు
నడవడానికి సహకరించిన
అశేష ఆంధ్రప్రజానీకానికి,
నటీనటులకు, సాంకేతిక
నిపుణులకు, పాత్రికేయులకు.
థియేటర్ల యాజమాన్యానికి,
పంపిణీ దారులకు,
యీ కృషిలో తోడ్పడిన
మా శ్రేయోభిలాషులు
అందరికీ - మా హృదయ
పూర్వక కృతజ్ఞతలు
ఇదే శుభసమయాన
పద్మశ్రీ, నటసామ్రాట్
అక్కినేని నాగేశ్వరరావు గారు
సతీ సమేతంగా జరుపుతున్న
సోవియట్ రష్యా పర్యటన,
సుఖప్రదంగాను, జయప్రదంగాను
జరగాలని హృదయ పూర్వకంగా
ఆకాంక్షిస్తున్నాము
నవభారత్ మూవీస్
హైదరాబాద్.
నవభారత్ మూవీస్
రైతుకుటుంబం
దర్శకత్వం: తాతినేని రామారావు
నిర్మాతలు: పి.వి. సుబ్బారావు, పి.ఎస్. ప్రకాశరావు
నిర్మాత: ఎ. పూర్ణచంద్రరావు
కథ: పి.వి. సుబ్బారావు
మాటలు: గొల్లపూడి
సంగీతం: టి. చలపతిరావు
కెమెరా: మియ్యా సెల్వరాజ్
ఎడిటింగ్: కృష్ణస్వామి - బాబు
నృత్యం: హీరాలాల్
సుందరం
వేణుగోపాల్
కళ: జి.వి. సుబ్బారావు
ఫైట్స్: యమ్. సత్యం
LAKSHMI
మేకప్: బోదల్ ఎర్రరాజు
ప్రెస్ పబ్లిసిటీ: లక్ష్మీ ఎడ్వర్టైజర్స్
పబ్లిసిటీ: ఈశ్వర్
స్టూడియో: శ్రీ సారథి స్టూడియోస్
లక్ష్మీ ఫిలిం
సెల్లూరు
పైజాగ్